సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 21 ఫిబ్రవరి 2024 పేజీలు 12




TSPSC గ్రూప్-1 నోటిఫికేషన్



ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమినరీ

# నేస్తమా...నెగిటివ్ మార్క్‌తో జాగ్రత్త..!

GENERAL ENGLISH ★ గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ ప్రశ్నలు



సివిల్స్ -2024




ఆంధ్రప్రదేశ్ నూతన జిల్లాలు



భారతదేశ చరిత్ర

సూర్య

బుధవారం 21 ఫిబ్రవరి 2024

## ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ప్రిలిమినరీ

# నేస్తమా...నెగిటివ్ మార్క్‌తో జాగ్రత్త..!

**పోటీ ఎక్కువయినపుడు ప్రతిభావంతులు కావాలి. ఎందుకంటే వ్యవస్థకు కాయకల్ప చికిత్స అత్యవసరం. కనుక మరెలాగ..? వడపోత చేయాలి. ఆ వడపోత పోటీ పరీక్షల్లో రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి ప్రిలిమ్స్, రెండోది నెగిటివ్ మార్కులు. ఈ రెండు దాటినపుడే అసలు పరీక్ష రాయవలసి ఉంటుంది.**

బౌద్ధమతంలోని జాతక కథలు ఒకటి చెపుతాయి. బుద్ధుడు కావటానికి చాలామంది పోటీ పడ్డారట. వారిని బోధిసత్వులు అంటారు. కొన్ని వందల మంది బుద్ధుడిలా కావడానికి పోటీ పడి పది జన్మలు అబద్ధం ఆడకుండా ఉండే ప్రయత్నం చేయాలి. వారిలో తొమ్మిది జన్మల వరకు అబద్ధం చెప్పకుండా పదవ జన్మకు చేరింది బుద్ధుడు ఒక్కడే. కనుక అతను తథాగతుడు అయ్యాడు. తథాగతుడు అంటే ఎల్లపుడు సత్యము మాట్లాడేవాడు. అలానే ప్రస్తుతం మనముందు గ్రూప్–2 ప్రిలిమినరి ఇంకో మూడు రోజుల్లో ఉంది. ఇందులో ప్రిలిమినరి గట్టు ఎక్కాలంటే నెగిటివ్ మార్కుని జయించాలి. ఐదేళ్ళ నుండి మీరు చదివింది ఒక ఎత్తు, ఎగ్జాం రాసే ఆ రెండు, మూడు గంటలు మరో ఎత్తు. ఈ గంటల్లో మీరు రాసేదే మీ భవితను డిసైడ్ చేస్తుంది.

**తెలియని వాటి జోలికి వెళ్ళవద్దు..**

ఒకప్పుడు ఆప్షన్స్‌లోని ఎ,బి,సి,డిల్లో ఏదో ఒకటి నింపితే ఏదో ఒక మార్కు వస్తుందన్నది నమ్మకం. రాదు కానీ నమ్మకం. దానినుండి ఆయా రామ్, గయా రామ్‌లను నిలువరించడానికి నెగిటివ్ కాన్సెప్ట్ వచ్చింది. ఇపుడు ఇక్కడ సబ్జెక్టు బాగా చదివిన వారే జవాబులు నింపగలగాలి. తెలిస్తేనే బిట్టుని ముట్టుకో వాలి. లేదా దాని జోలికి పోవద్దు. సింపుల్‌గా చెప్పాలంటే మనకు తెలియని వాటి జోలికి వెళ్ళవద్దు.

**ప్రశ్నాపత్రం ఒకటికి రెండుసార్లు మొత్తంగా చదవాలి**

కనుక పరీక్ష హాలులో మనకు ప్రశ్నాపత్రం ఇచ్చినపుడు ముందుగా ఒకటికి రెండుసార్లు మొత్తంగా చదవాలి. దీనితో మనకు ముందుగా ప్రశ్నాపత్రం పూర్తిగా పరిచయం అవుతుంది. ఎన్ని మనకు బాగా తెలుసునో ఒక క్లారిటీ వస్తుంది. మూడోసారి మనం ఆ ప్రశ్న వద్దకు వెళ్ళినపుడు అది మనకు పరిచయ స్థురాలు అనిపిస్తుంది. అప్పుడు మనం మనకు తెలిసిన వాటిని చకచకా జవాబులు చేసుకుంటూ వెళ్ళిపోతాం. ఉదాహరణకు 150లో 50 మాత్రమే బాగా తెలుసు అనుకోండి. ఆజస్ట్ అనుకోండి.. భయం వద్దు. ఎందుకంటే ఆ 50కి మీకు కన్‌ఫాంగా జవాబులు తెలుసు కనుక. మీకిచ్చిన 150లో ఇంకో 50కి మాగ్జిమమ్ మీ వద్ద జవాబు మధ్యస్థంగా ఉన్నపుడు వానిలో అంటే ఆ 50లో 30కి పైబడి కరెక్టు అయ్యే ఛాన్స్ ఉంది. అంటే 80 మార్కులు. ఇది కనీసంలో కనీసం అనుకోండి. బాగా చదివినవారికి ఇంకా చాలానే మార్కులు వస్తాయి. 80మార్కులంటే ఇపుడు గ్రూప్–2 ప్రిలిమ్స్ మీకు ఖచ్చితంగా క్లియర్ అవుతుంది. ఎందుకంటే మెయిన్స్‌కి 1:50 కనుక భేషుగ్గా మీరు మెయిన్స్‌కి ఎంపిక అవుతారు.

**గ్రూప్-2 ప్రిలిమినరి గట్టు ఎక్కాలంటే నెగిటివ్ మార్కుని జయించాలి. పరీక్ష హాలులో మనకు ప్రశ్నాపత్రం ఇచ్చినపుడు ముందుగా ఒకటికి రెండుసార్లు మొత్తంగా చదవాలి. దీనితో మనకు ముందుగా ప్రశ్నాపత్రం పూర్తిగా పరిచయం అవుతుంది. బాగా తెలిసినవి ముందుగా బబుల్ చేసేయండి. మధ్యస్థంగా ఉన్నవి ఒకటికి రెండుసార్లు ఆలోచించి బబుల్ చేయండి. అసలు తెలియని వాటికి లాటరీ పద్ధతి కాకుండా పూర్తిగా వదిలేసి రండి. ఏదో ఒకటి బబుల్ చేయవద్దు. ఎంత చదివాము, ఎలా చదివాము అన్నదాని కన్నా ఆ ఎగ్జాం మూడు గంటలలో మీరు నెగిటివ్ మార్కును ఎలా అధిగమించారన్నదే ముఖ్యం. అపుడే మీరు ప్రిలిమ్స్ రాస్తోన్న సుమారు ఐదు లక్షల అభ్యర్థుల నుండి బయటపడి యాభైవేల మంది ఉన్న సేఫ్ జోన్‌లోకి ప్రవేశిస్తారు .**



**విజ్ఞతతో జవాబు గుర్తించండి**

కాకపోతే ఇప్పుడున్న మోడల్‌లో ప్రశ్నను దానికి జవాబుని కూడా పసిగట్టడం కొంత కష్టం. ప్రశ్నకు జవాబులుగా ఇచ్చిన నాలుగింటిలో మూడికి దగ్గర దగ్గర సంబంధం ఉంటుంది. ఆ మూడింటినుండి రెండింటిని ఏరివేత చేయాలంటే కొంత మొత్తంలో సమయం వెచ్చించాల్సి ఉంటుంది. పరీక్ష హాలులో మనకు దొరికే కొద్దిమొత్తం టైమ్ అత్యంత షార్ప్‌గా ఆలోచించాల్సి ఉంటుంది. జవాబు గుర్తించాల్సి ఉంది. ఇక్కడ కొద్దిగా విజ్ఞతను బట్టి జవాబు గుర్తించండి. ఇక్కడ మీరు జవాబు గుర్తించడానికి ఈ ఐదు సంవత్సరాల్లో మీరు చేసిన సబ్జెక్టు ప్రిపరేషన్ పనికి వస్తుంది.

**అసలే తెలియనివి వదిలివేయడం మంచిది**

ఇక పరీక్ష పత్రంలో అసలే తెలియనివి, మనం చదవనివి కూడా ఉండొచ్చు. వాటికి ఏదో ఒకటి పెట్టవద్దు. వదిలివేయడం రివాజు. వానిలో కూడా చివరలో సమయం ఉంటే కొంతమేరకు ఆలోచించి జవాబులు గుర్తించవచ్చు. ఇలా మనకు కఠినం అనబడేవి 150 ప్రశ్నల్లో కొన్ని మాత్రమే ఉంటాయి. కనుక కంగారు పడవద్దు. అసలు తెలియని వాటికి ఎందుకు జవాబు గుర్తించవద్దు అంటున్నానంటే ప్రాణం పోసి బబుల్ చేసిన కరెక్ట్ ఆన్సర్‌ల బిట్లును కోల్పోవలసి వస్తుంది. మీకు తెలుసు, మూడు బిట్లకు రాంగ్ ఆన్సర్స్ బబుల్ చేస్తే ఒక మార్కు పోతుంది. కష్టపడి తెచ్చుకున్న ఒకమార్కును ఎలా కోల్పోతాం? చెప్పండి? కొంత మంది అంటారు,

నాలుగు ఆప్షన్స్ తెలియక పోయినా, ఏదో ఒకటి పెట్టివస్తే అలా పెట్టిన వాటిలో కొన్ని అయినా రైటు కాకపోతాయా? అన్నది వృథా ఆలోచన. ఇలాంటి ఆలోచనలు చేయవద్దు. పూర్తిగా తెలిస్తేనే జవాబు గుర్తించండి. లేకపోతే వదిలి వేయండి.

ఇచ్చే ప్రశ్నాపత్రం యొక్క కాఠిన్యతనుబట్టి కూడా నెగిటివ్ మార్కు ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ప్రశ్నాపత్రం తేలికగా ఇస్తే నెగిటివ్ మార్క్ ప్రభావం అంతగా ఉండదు. లేదూ మధ్యస్థంగా ఇచ్చినా నెగిటివ్ మార్క్ తేడా పడదు. ప్రశ్నాపత్రం కఠినంగా ఇచ్చినపుడే నెగిటివ్ మార్క్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాంటపుడు నెగిటివ్ మార్క్ ప్రభావం నుండి మనం బయటపడాలంటే అలాంటి కఠిన ప్రశ్నలను వదిలేసి రావడం తప్పించి మనముందు మార్గం ఉండదు.

ఇంకా త్వరపడే మనస్తత్వం కలిగిన అభ్యర్థులపై కూడా నెగిటివ్ మార్క్ ప్రభావం బాగానే ఉంటుంది. ఈ త్వరపడే ఇజం కలిగిన వారు తెలిసిన వాటికి కూడా త్వరపడి తప్పులు గుర్తిస్తుంటారు. బబుల్ చేసేది పెన్సిల్‌తో కాదు కాబట్టి బాల్ పాయింట్ పెన్ (బ్లూ లేదా బ్లాక్) కనుక ఒకసారి బబుల్ చేస్తే ఆ తదుపరి బాధపడినా చేసేదేమీ ఉండదు. మనలో కొంతమందికి ప్రశ్నకిచ్చిన నాలుగు ఆప్షన్స్‌ని చివరివరకునూ చదివే ఓపిక ఉండదు. మొదటి ఆప్షన్ ఆన్సర్‌లాగా అనిపించినపుడు ఇదే ఆన్సర్ అని పెట్టేస్తారు. అసలు జవాబు 'డి'లో ఉంటుంది. తరువాత నాలుక కరుచుకున్నా నష్టమే.

సో! బాగా తెలిసినవి ముందుగా బబుల్ చేసేయండి. మధ్యస్థంగా ఉన్నవి ఒకటికి రెండుసార్లు ఆలోచించి బబుల్ చేయండి. అసలు తెలియని వాటికి లాటరీ పద్ధతి కాకుండా పూర్తిగా వదిలేసి రండి. ఏదో ఒకటి బబుల్ చేయవద్దు.

**పక్కవారితో పోల్చుకోవద్దు..**

అసలు ఏమీ చదవకుండా కూడా పరీక్ష రాయడానికి వచ్చేవాళ్ళు ఉంటారు. వాళ్ళు గంటలో అన్నింటికీ బబుల్ చేసేసి కూర్చుంటారు. మీరు వాళ్ళను చూసి, 'అరే, మనమెందుకు త్వరగా పరీక్ష పూర్తి చేయలేకపోతున్నాం?' అని వాళ్ళను చూసి మీరు జెట్ స్పీడ్‌లో బబుల్స్ చేసి వాటికి చిల్లు పొడవద్దు. పరీక్ష మేనేజ్‌మెంట్‌లో ఎవరి పంథా వారిదే. మీ పంథా మీదే.

కనుక ఎంత చదివాము అన్నదో, ఎలా చదివాము అన్నదో లేదా, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చదివాము అన్నదో క్రయిటీరియా అయినప్పటికీ, ఆ ఎగ్జాం మూడు గంటలులో మీరు నెగిటివ్ మార్కును ఎలా అధిగమించారన్నదే ముఖ్యం. అపుడే మీరు ప్రిలిమ్స్ రాస్తోన్న సుమారు ఐదు లక్షల అభ్యర్థుల నుండి బయటపడి యాభైవేల మంది ఉన్న సేఫ్ జోన్‌లోకి ప్రవేశిస్తారు అలా ప్రవేశించాలని కోరుకుంటూ.. బెస్ట్ ఆఫ్ లక్!



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## అభ్యర్థులకు సూచనలు...

- గతంలో సినాప్సిస్ రాసుకొని ఉంటే లేదా పాఠ్యపుస్తకాలలో ముఖ్యాంశాలను అండర్‌లైన్ చేసుకొని ఉంటే వాటిని రివిజన్ చేయండి.
- గతంలో సబ్జెక్టులలో వదిలేసిన చాప్టర్లు లేదా నూతన పుస్తకాల జోలికి వెళ్లవద్దు.
- ఈ 3 రోజులు రాత్రి పూట ఎక్కువగా చదువవద్దు. కనీసం 6 గంటలు నిద్రపోవాలి.
- పరీక్ష కేంద్రం మీకు పరిచయం లేనిదైతే, పరీక్ష ముందురోజు దానిని సందర్శించండి.
- పరీక్షకు కావల్సిన హాల్ టిక్కెట్, బాల్‌పాయింట్ పెన్, ప్యాడ్ వంటివి సిద్ధం చేసుకోండి. ఓ.యం.ఆర్. షీట్‌పై సమాధానాలను నలుపు బాల్ పాయింట్ పెన్‌తో గుర్తించాలి. నాసిరకం పెన్నులతో గుర్తిస్తే ఇంక్ పక్క గడులకు వ్యాపించే అవకాశం ఉంది. అందువల్ల మంచి నాణ్యత గల పెన్‌ని ఎంచుకోండి.

### పరీక్ష రోజు జాగ్రత్తలు

- కనీసం ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.
- పరీక్ష కేంద్రానికి ఎలాంటి పుస్తకాలు, మెటీరియల్‌ను తీసుకు వెళ్లవద్దు. అక్కడ పుస్తకాలతో కుస్తీ పడుతున్న తోటి అభ్యర్థులను చూసి కంగారు పడవద్దు. పరీక్ష కేంద్రంలో చదవడం వల్ల ఒత్తిడి అధికమై మెదడు చురుకుగా పనిచేయదు. ఫలితంగా తెలిసిన సమాధానాలను కూడా తప్పుగా గుర్తించే అవకాశం ఉంది.
- మీ హాల్ టిక్కెట్ ఆధారంగా మీకు కేటాయించిన రూమ్‌కు కనీసం 10 నిమిషాల ముందుగా చేరుకొని మీకు కేటాయించిన సీటులో కూర్చోండి.

### పరీక్ష హాలులో ....

- ఓ.యం.ఆర్. షీట్ తీసుకున్న వెంటనే అందులో సూచనలను క్షుణ్ణంగా చదివి వాటి ఆధారంగా నంబరు, తదితర వివరాలను పూర్తి చేయండి.
- ఓయంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్ సంతకం ఉండేలా జాగ్రత్త పడండి.
- ప్రశ్న పత్రం తీసుకున్న వెంటనే అన్ని పేజీలు, ప్రశ్నలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించండి. ఒకవేళ పేజీలు సరిగా లేకపోతే దాని స్థానంలో వేరే ప్రశ్న పత్రాన్ని తీసుకోండి.
- ప్రశ్నపత్రం సిరీస్‌ను ఓ.యం.ఆర్. షీట్‌పై గుర్తించండి.
- ప్రశ్న పత్రంలోని ప్రశ్నలను మూడు రకాలుగా విభజించవచ్చు. మనకు బాగా తెలిసినవి, కొంచెం ఆలోచిస్తే గుర్తించగలిగే సమాధానాలు, అసలు తెలియని సమాధానాలు. వీటిని రెండు రీడింగ్‌లలో గుర్తించాలి. మొదటి రీడింగ్‌లో పూర్తిగా తెలిసిన ప్రశ్నలను వరుసగా గుర్తిస్తూ పోవాలి. తరువాత రెండవ రీడింగ్‌లో మనకు తెలిసి ఆలోచిస్తే గుర్తించగల ప్రశ్నలపై దృష్టి సారించాలి. అసలు తెలియని ప్రశ్నలను వదిలి వేయటం మంచిది.
- సమాధానం పూర్తిగా నిర్ధారించుకున్న తరువాత మాత్రమే ఓ.యం.ఆర్ షీట్‌పై గుర్తించాలి. గతంలో పెన్సిల్‌తో గుర్తించడం వల్ల సమాధానాన్ని మార్చి మరలా గుర్తించడానికి అవకాశం ఉండేది. ప్రస్తుతం బాల్ పాయింట్ పెన్ ఉపయోగించడం వల్ల సమాధానం మార్చేందుకు అవకాశం లేదు.
- ఓయంఆర్ షీట్‌పై సంబంధిత ప్రశ్నకు ఎదురుగా మాత్రమే సమాధానాన్ని గుర్తించేలా జాగ్రత్త వహించండి.
- నిర్ణీత సమయానికి కనీసం ఐదు నిమిషాలు ముందుగా మొత్తం ప్రశ్నలు గుర్తించేలా సమయపాలన పాటించాలి.

# భారతదేశ చరిత్ర ప్రాక్టీస్ ప్రశ్నలు

1. 'మొహంజోదారో' అనే పదానికి మూలమైన భాష ఏది?
ఎ. హిందీ బి. సింధి
సి. అస్సామీ డి. డోగ్రి

2. సింధూ నాగరికతకు చెందిన ఆయుధాల్లో ఇది ఉంది?
ఎ. ఖడ్గం బి. బాకు
సి. అత్త డి. జాన

3. సింధు నాగరికతలో ముద్రికలు లభించని ఏకైక ప్రాంతం ఏది?
ఎ. ధొలవిరా బి. రూపార్
సి. ఆలంగీర్‌పూర్ డి. బన్వాలి

4. హరప్పా నాగరికత పతనానికి కల కారణాలలో సింధూ వరదలు ఒకటి. కాగా మొహంజోదారో ఎన్ని సార్లు వరద ముంపునకు గురయింది.
ఎ. ఎనిమిది బి. ఆరు
సి. ఐదు డి. పది

5. సింధు లిపిని వీరు చదవడానికి ప్రయత్నించలేదు.
ఎ. గురోవ్ బి. ఎస్.ఆర్.రావు
సి. హీరాస్ డి. ప్రిన్సెస్

6. సింధూ నాగరికత వాసులు ఇంద్రుడిని 'అప్పుజిత్' అని పిలవడానికి కారణం?
ఎ. అతను సింధు నగరాలను జయించాడు.
బి. అతను సింధూ నీటిని జయించాడు.
సి. అతను దస్యులను జయించాడు.
డి. తను ఇనుప ఆయుధాలతో ఇండియాకు వచ్చాడు.

7. ఆర్యుల కాలం నాటి సుర ఒక ?
ఎ. రాక్షసుడు బి. దేవతాగణం
సి. పానీయం డి. పన్ను

8. ఆర్యులకాలం నాటి 'నిష్క' అనగా?
ఎ. బంగారు నాణెం బి. బంగారు ఆభరణం
సి. బంగారు కడియం డి. బంగారు ఉంగరం

9. ఆర్యుల కాలం నాటి 'ఓపశ' అనగా ?
ఎ. నాణెం బి. సైన్యం
సి. అలంకరణ సాధనం డి. యుద్ధ దండం

10. ఆర్యుల కాలంనాటి నృత్యాల గురించి పేర్కొనినది.
ఎ. భరద్వాజ బి. అంగీరస
సి. విశ్వామిత్ర డి. గద్యమత

11. రుగ్వేద కాలానికి సంబంధించి ఇది నిజం
ఎ. గ్రామ పెద్దను గోపుడు అన్నారు
బి. గ్రామపెద్దను గాముండ అన్నారు
సి. గ్రామపెద్దను గహపతి అన్నారు.
డి. గ్రామపతిని కులపతి అన్నారు.

12. యుద్ధాల ద్వారా జయించిన సంపదపై ఆర్యుల కాలంలో ఎవరికి అధికారం ఉన్నది.
ఎ. గణాధిపతికి బి. సభాసభ్యులందరికి
సి. సమితి సభ్యులకి డి. విధాతలోని ముగ్గురికి

13. ఇంద్రుడి చేతిలో ఓడిన సింధు ఆటవిక దేవత
ఎ. అర్జుని బి. ఉష
సి. ద్యూస్ డ. ఉపస్సు

14. ఆర్యుల కాలంలో కర్మ–పునర్జన్మ గురించి చెప్పే సాహిత్యం ఏది?
ఎ. వేదాలు బి. ఉప వేదాలు
సి. వేదాంగాలు డి. వేదాంతాలు

15. ఆర్యుల అగస్త్యుడు తమిళ భాషకు తొలి వ్యాకరణం రాశాడు. దాని పేరేమి?
ఎ. ఎట్టుగై బి. పెడకినెల్ కినక్కు
సి. పెరుగత్తియం డి. అడిగళ్

16. ప్రాచీన న్యాయ నిష్ణాతులలో ఎవరు ఆంధ్రా ప్రాంతానికి చెందినవారు?
ఎ. ఆపస్తంభుడు బి. గౌతముడు
సి. మనువు డి. కాత్యాయనుడు

17. అయోధ్య ప్రాంతంలోని కోసలకు రాజధాని ఏది?
ఎ. కుశావతి బి. కాంపిల్య
సి. కాంభోజ డి. ఇంద్రప్రస్థం

18. బౌద్ధ మతంలో జ్ఞానోదయం పొందడాన్ని ఏమని పిలుస్తారు?
ఎ. మహా నిష్క్రమణం బి. మహా పరివర్తనం
సి. మహా సంబోధి డి. మహా పరినిర్వాణం


19. దేహదిన్నె బిరుదు ఇతనిది.
ఎ. వర్ధమానుడు బి. బుద్ధుడు
సి. పార్శ్వనాథుడు డి. ఆనందుడు

20. వర్ధమాన మహావీరుడు తన కైవల్యానికి ముందు ఎన్ని సంవత్సరాలు కఠోర తపస్సు చేసినాడని చెప్పబడింది.
ఎ. పది బి. పన్నెండు
సి. ఆరు డి. ఏడు

21. జైనమతం విగ్రహారాధనను సమర్థించింది. కాగా ఇదే విగ్రహారాధనను విమర్శించిన జైన తెగ ఏది?
ఎ. దిగంబరులు బి. శ్వేతంబరులు
సి. దేరపంథాలు డి. సమైయాలు

22. మౌర్య సామ్రాజ్యంలో ఏడు వర్గాలున్నాయని చెప్పినది.
ఎ. అశోకుని శిలా శాసనాలు
బి. కౌటిల్యుని అర్థశాస్త్రం
సి. మెగస్తనీసు ఇండికా డి. ముద్రా రాక్షసం

23. మౌర్యుల కాలంలో బానిసలున్నారని తెల్పినది.
ఎ. కౌటిల్యుడు బి. మెగస్తనీస్




సి. అశోకుని శిలా శాసనాలు
డి. భద్రబాహుని కల్ప సూత్రాలు

24. శుంగరాజు పుష్యమిత్రుడి చేతిలో ఓడిన మీనాండర్ ఒక
ఎ. ఒక పర్షియన్ రాజు బి. గ్రీకు రాజు
సి. బ్యాక్ట్రియన్ గ్రీకు రాజు డి. ఇండో గ్రీకు రాజు

25. శుంగుల అనంతరం వెనువెంటనే పాలన చేసినది.
ఎ. శాతవాహనులు బి. హర్యాంయులు
సి. శిసునాగులు డి. కణ్వులు

26. కుషాణ ప్రభువుల్లో ఈ చక్రవర్తి లేదు?
ఎ. కుజలా కాడ్ బి. వీమాకాడ్
సి. కనిష్క డి. సైరస్

27. జైన మతాన్ని తన అధికారిక మతంగా తీసుకొని పాలించిన ఏకైక శాతవాహన రాజు ?
ఎ. మొదటి కృష్ణుడు బి. మొదటి శాతకర్ణి
సి. శ్రీముఖుడు డి. పులుమావి

28. ఆచార్య నాగార్జునుడు ఒక
ఎ. బౌద్ధమత వ్యాప్తికర్త బి. ఖగోళ శాస్త్రవేత్త
సి. రసాయన వేత్త డి. పైవన్నియూ

29. గుప్తుల కాలం నాటి పంచమకులం గురించి మొట్టమొదటిగా ప్రస్తావించినది.
ఎ. హ్యూయాన్‌త్సాంగ్ బి. ఇత్సింగ్
సి. పాహియాన్ డి. మెగస్తనీస్

30. గండ్ర గొడ్డలి (పరశు) గుర్తున్న బంగారు నాణేలను గుప్తుల కాలంలో జారీ చేసినది?
ఎ. మొదటి చంద్ర గుప్తుడు
బి. రెండో చంద్రగుప్తుడు
సి. సముద్రగుప్తుడు డి. ఘటోత్కచుడు.

31. హర్షుడికి సంబంధం లేని విషయం ఏది?
ఎ. ప్రయాగ సదస్సు బి. కనోజ్‌లో సదస్సుతో
సి. భాండీ మంత్రితో జరిగిన సమావేశంతో
డి. యశోధర్మన్‌తో వైవాహిక సంబంధం కలుపుకోవడంలో

32. రాజపుత్రులు అగ్నికుల క్షత్రియులని చెప్పినది
ఎ. కల్నల్ టాడ్ బి. చాంద్ బరద్వాయ్
సి. సి.వి. వైద్య డి. జి. ఎస్. ఓజా

33. తురకదండ పేరిట ముస్లింలపై పన్ను వేసిన రాజపుత్ర రాజు ఎవరు?
ఎ. పృథ్వీరాజ్ బి. జయచంద్ర
సి. భోజరాజు డి. లక్ష్మణ సేనుడు

34. అరబ్బుల చేత 'బంగారు నగరంగా పిలవబడిన నగరం ఏది?
ఎ. దేబల్ బి. అలార్‌కోట
సి. ముల్తాన్ డి. బ్రాహ్మణాబాద్

35. దక్షిణా పథంలోని ఏ రాజ్యంపై ముస్లింల మొదటి దాడి జరిగినది
ఎ. హోయసాల బి. యాదవ
సి. కాకతీయ డి. పాండ్య

36. మనకు తెలిసిన మేరకు ఢిల్లీ సుల్తనత్‌లో చివరి పాలకుడు ఎవరు?
ఎ. తుగ్లక్ షా బి. దౌలత్ ఖాన్ లోడి
సి. ఇబ్రహీం లోడి డి. బహులాల్ లోడి

37. చహల్‌గని అంటే ?
ఎ. సూఫీ మత గురువుల సముదాయం
బి. సైన్య పోషణకు నియమితమైన అధికారులు
సి. అమరవీరులైన నలభై మంది తురుష్క సర్దారులు
డి.సుల్తానుల కాలం నాటి ఇనుప గనుల సముదాయం

38. 'నేనింత మధురగానం చేయడానికి భారత దేశంలో నివశించడమే' అని చెప్పుకున్నది.
ఎ. మీర్జా గాలిబ్ బి. జియావుద్దీన్ బరౌనీ
సి. అమీర్ ఖుస్రో డి. తాన్‌సేన్

39. 1398 దండయాత్రలో ఎవరికి సంబంధం ఉంది?
ఎ. బాబర్ బి. తామర్లేన్
సి. అబ్దాలి డి. భక్తియార్ ఖిల్జీ

40. భారత దేశంలో చిస్తి సిల్‌సిలాను ప్రారంభించినది
ఎ. నిజాముద్దీన్ అవులియా బి. సలీం చిస్తీ
సి. గంజ్–ఇ–షకర్ డి. మొయినుద్దీన్ చిష్తీ

41. శ్రీ కృష్ణ దేవరాయలి పరిపాలనా కాలం ఏది.
ఎ. 1508–1520 బి. 1509–1525
సి. 1509–1530 డి. 1507–1555

42. మహ్మద్ బిన్ తుగ్లక్ ఏ తెగకు చెందిన వ్యక్తి?
ఎ. ఇల్బారి బి. తురుష్క
సి. కరౌనా డి. జల్దారా

43. 'చక్రవర్తి నేలపై నడిచే భగవంతుడి నీడ' అని పేర్కొనిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
ఎ. అల్లా ఉద్దీన్ ఖిల్జీ బి. మహ్మద్ బిన్ తుగ్లక్
సి. ఫిరోజ్ షా తుగ్లక్
డి. ఘియాజుద్దీన్ మహ్మద్‌బాల్బాన్

44. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి 'ఖామ్స్' ఒక
ఎ. బిరుదు బి. పన్ను
సి. ఆభరణం పేరు డి. పాలనాంశం

45. తుర్కీ భాషలో రాయబడిన మొగలుల కాలంనాటి ప్రధాన జీవిత చరిత్ర గ్రంథం
ఎ. తారిఖ్–ఇ–ఫిరోజ్ షా హీ
బి. హుమాయున్ నామా
సి. అక్బర్‌నామా డి. బాబర్ నామా

46. గ్రహ నక్షత్రాదులకు సంబంధించిన జ్యోతిష్య శాస్త్రంపై విపరీత నమ్మకం కలిగిన మొగల్ చక్రవర్తి
ఎ. బాబర్ బి. అక్బర్
సి. హుమాయున్ డి. షాజహాన్

47. మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీం లోడి పక్షన పోరాడి ప్రాణాలు కోల్పోయిన ఏకైక రాజపుత్రరాజు ఎవరు?
ఎ. గ్వాలియర్ రాజు విక్రంజిత్
బి. కల్పి రాజు మహేంద్రసింగ్
సి. మార్వార్ రాజు రాజా మల్‌దేవ్
డి. బుందేల్ ఖండ్ రాజు మేదినీరాయ్

48. మధ్యయుగంలో ఎంతో పేరుగాంచిన మంత్రి మహ్మద్ గవాన్ ఎవరి వద్ద నివశించెను.
ఎ. ఖిల్జీలు బి. తుగ్లక్‌లు
సి. బహమనీలు డి. సయ్యద్‌లు

49. మహారాష్ట్రుల కాలంనాటి పీష్వా పదవి రద్దయిన సంవత్సరం ఏది?
ఎ. 1848 బి. 1820
సి. 1818 డి. 1819

50. దీన్–ఇ–ఇలాహీ మతం అక్బర్ అవివేకానికి, అజ్ఞానానికి చిహ్నం అని చెప్పినది ఎవరు?
ఎ. ఆర్.సి. మజుందార్ బి. శ్రీవాత్సవ
సి. వి.ఎ. స్మిత్ డి. ఎల్ఫిన్‌స్టన్

51. షేక్ సలీం చిష్తి స్మృత్యర్థం అక్బర్ నిర్మించిన నిర్మాణం
ఎ. ఆగ్రా కోట బి. ఢిల్లీలోని కుతుబ్‌మీనార్
సి. సలీం మహల్ డి. ఫతేపూర్ సిక్రీ

52. అక్బర్ కాలం నాటి 'మున్సబ్' అనే పదానికి మూలమైన భాష ఏది?
ఎ. పర్షియా బి. ఉర్దూ
సి. అరబిక్ డి. హిందీ

53. ఈ క్రింది వానిలో నిజం కానిదేది.
ఎ. తారిఖ్–ఇ–అక్బర్ షాహీ – మహమ్మద్ ఆరిఫ్
బి. తారిఖ్–ఇ–షేర్షాహి – షేర్వాని
సి. మసిర్–ఇ–అలంగీర్ – మహమ్మద్ సాకి
డి. తుజుక్–జహంగీర్–మీర్జా హైదర్

54. శివాజీ రాజ్యంలో ఇంద్రుడి కోటగా పిలవబడినది.
ఎ. రాయ్‌గడ్ బి. పురంధర్
సి. తోరణం డి. కర్నాల్

55. 1498లో పోర్చుగల్‌కు చెందిన వాస్కోడిగామా భారత దేశానికి సముద్ర మార్గాన్ని కనిపెట్టారు. కాగా అతనొచ్చిన నౌక పేరేది.
ఎ. గ్లోబ్ బి. కోమగటమరు
సి. ది వెపన్ డి. సౌత్ గాబ్రియేల్

56. ఆమ్‌స్టర్‌డామ్‌లో డచ్ ఈస్టిండియా కంపెనీ ఏర్పాటయినది.
ఎ. 1602 బి. 1690
సి. 1502 డి. 1611

## జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1) బి | 2) బి | 3) సి | 4) సి | 5) డి |
| 6) బి | 7) సి | 8) బి | 9) సి | 10) బి |
| 11) ఎ | 12) సి | 13) బి | 14) డి | 15) సి |
| 16) ఎ | 17) ఎ | 18) సి | 19) ఎ | 20) బి |
| 21) సి | 22) సి | 23) ఎ | 24) డి | 25) డి |
| 26) డి | 27) సి | 28) డి | 29) సి | 30) సి |
| 31) డి | 32) బి | 33) బి | 34) సి | 35) బి |
| 36) సి | 37) సి | 38) సి | 39) బి | 40) డి |
| 41) సి | 42) సి | 43) డి | 44) బి | 45) డి |
| 46) సి | 47) ఎ | 48) సి | 49) సి | 50) సి |
| 51) డి | 52) సి | 53) డి | 54) బి | 55) డి |
| 56) ఎ | | | | |

KGH ACADEMY
HYDERABAD




# SENTENCE IMPROVEMENT

## GENERAL ENGLISH for All Competitive Exams

(continued from last week..)

13.Unemployment has **become a fiery question** of the day.
(a) become a burning question
(b) become a freezing question
(c) become a furious question
(d) become a flaming question

14.Select the most appropriate option to replace the underlined segment in the given sentence.
They **sooke** about the political turmoil in the state.
(a) expressed (b) said
(c) talked (d) stated

15.The yellow dress purchased by you is not much **different than the one** I have brought.
(a) different then the one
(b) different as the one
(c) different above the one
(d) different from the one

16.There are many people in the world **who believe that** the earth is flat.
(a) who belief that
(b) who should believe that
(c) No substitution
(d) who believed

17.Mr. Alfred hasn't thought of his friend since he went abroad. **Out of sight, out of mind.**
(a) Once you leave the country, your memories vanish
(b) He lost his memory, as he could not see
(c) If you do not see someone, you forget about them.
(d) He simply forgot

18. Substitute the underlined words with the option that is closest in meaning to it. Give us **some room for improvement.**
(a) an opportunity for improvement
(b) room in a house for improvement
(c) advice for improvement
(d) a warning for improvement

19. When I was your age, I was working two jobs **to provide for** my family.
(a) to providing for (b) for provide to
(c) on providing (d) No substitution

20. **No sooner did this idea enter** his head, than it carried conviction with it.
(a) No sooner does this idea enter
(b) No substitution
(c) No sooner do his idea enter
(d) No sooner has his idea enter

21. Holi is a festival of revelry and camaraderie which is **celebrated between the country.**
(a) No substitution
(b) celebrated upon the country
(c) celebrated at the country
(d) celebrated across the country

22.The rate of interest for the loan went **out all our calculations .**
(a) under all our calculations
(b) No substitution
(c) beyond all our calculations
(d) besides all our calculations

23. Shyama does not laugh, **nor she smiles.**
(a) nor she does smile
(b) she does smile
(c) nor does she smile
(d) nor she smile does

24. It **was an horrible day at the office** for Roy, but he didn't allow it to spoil his evening plans.
(a) was a horrible day at the office
(b) were a horrible day at office
(c) No substitution
(d) horrible day at the office

25. The MNC is about **to be bankrupt,** according to reliable sources.
(a) take bankrupt (b) go bankrupt
(c) come bankrupt (d) give bankrupt

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 13. a | 14. c | 15. d | 16. c | 17. c |
| 18. a | 19. d | 20. b | 21. d | 22. c |
| 23. c | 24. a | 25. b | | |

**Select the appropriate adverb for the underlined word in the sentence.**

01.We considered **in brief** the long term solution to the problem.
(a) briefly (b) briefless
(c) brief (d)briefness

02. Computers and mobile phones have become a necessary and **important** part of our lives.
(a) a requisite (b) an essential
(c) a required (d) a needed

03.He **will talk about** nothing but films.
(a) was talking at
(b) is talking in
(c) shall talking of
(d) talks about

04. After a prolonged discussion, Gayatri **pot a nermisslort** from her parents to study law
(a) got the permission
(b) got proper permission
(c) got permission
(d) got her permission

05. Many companies **displaced playing** Income tax It year.
(a) hedged to paying
(c) hedged in paying
(b) circumvent to paying
(d) evaded paying

06 We have only just enough money to live on now, and if my husband loses his job, well really **be up again it.**
(a) be up gone it (b) be up across it
(c) be up cross it (d) be up against it

07 **Blind** by a dust storm, they fell into disorder.
(a) Have been blind (b) Blinded
(c) Blinding (d) Being blind

08 He was not **able to adopt himself to** the new environment of the hostel.
(a) able to adept himself to
(b) able for adopt himself to
(c) able to adopt himself with
(d) able to adapt himself to

09 Scores given by the members are to be consolidated and sent in **the head office** immediately.
(a) No substitution
(b) after the head office
(c) at the head office
(d) to the head office

10 You **must aware of** friends who speak against you.
(a) caution of (b) beware of
(c) scarce of (d) careful of

11.The students were **warned on** coming late to school.
(a) warned against (b) warned at
(c) warned in (d) warned with

12. The percentage of employees who called in sick and the number of employees who left their jobs within 2 years **were reflective of the level of job satisfaction**.
(a)are reflective of the level of job satisfaction
(b)is reflective of the level of job satisfaction
(c)has reflected the level of job satisfaction
(d)were reflective on the level of job satisfaction

13.The students decided to surprise theiLitachergaIliC **birthday**.
(a) their teacher at her birthday
(b) there teacher on her birthday
(c) her teacher on her birthday
(d) No substitution

14 He **was sitting besides his** best friend during the event.
(a) was sitting about his
(b) was sitting beside his
(c) were sitting besides his
(d) was sitting besides her

15 They decided to have a meeting **to discuss about the projects**
(a) to discuss through the project
(b) to discuss the project
(c) to discuss over the project
(d) to discuss beyond the project

16.This package is ideal for **infant teenager** getting started with babysitting.
(a) youngest teenagers
(b) younger teenagers
(c) young teenagers
(d) No substitution required

17. Select the sentence with the appropriate use of preposition.
(a) The lion and the unicorn fought between the crown.
(b) The lion and the unicorn fought for the crown.
(c) The lion and the unicorn fought by the crown.
(d) The lion and the unicorn fought up the crown.

18. **The man which was present** at the meeting spoke against the chairperson.
(a) The man which were present
(b) The men which was present
(c) The man whom was present
(d) The man who was present

19. The bus is now full of passengers, it **will leave** soon.
(a) leaves (b) is leaving
(c) is going to leave (d) has to leave

20.I **enjoy to be laugh at** my little brother
(a) am enjoy to laughing at
(b) enjoy laughed at
(c) enjoy laughing at
(d) have enjoy laughing at

21. When the weather is hot. I **will like to eat** ice cream.
(a) I shall like to eat
(b) I liked to eat (c) I like to eat
(d) I should like to eat

22.As Simon had already been to the park, he **lead the way** for the other children.
(a) leading the way (b) lead away
(c) led the way
(d) No substitution require

23 The lease of our house has run **down.**
(a) run into (b) run apart
(c) run out (d) run up to

24 Between Raima and Saima, the former is intelligent, while the **latter is** beautiful.
(a) later is (b) letter is
(c) No substitution required
(d) later was

25. They are cautious about their car **as it's** door is broken
(a) as it is (b) as its
(c) No substitution required
(d) because it's

**KEY**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.a | 2. b | 3. d | 4. c | 5. d | 6. d |
| 7. b | 8. d | 9. d | 10. b | 11. a | 12. a |
| 13.d | 14. b | 15. b | 16. c | 17. b | 18. d |
| 19.c | 20. c | 21. c | 22. c | | |
| 23. c | 24. c | 25. b | | | |

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# విద్య, ఉద్యోగ సమాచారం




**డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ ప్రొవిజినల్ జాబితా విడుదల..**

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నియామకాలకు సంబంధించిన ప్రొవిజినల్ జాబితాను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. ఈ జాబితాలో ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 20న టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు చెక్‌లిస్టుతో పాటు, అటెస్టేషన్ చేయించుకుని రావాలి.

**ఎస్ఎస్‌సీ కానిస్టేబుల్ రాత పరీక్ష అడ్మిట్‌కార్డులు విడుదల..**

కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్, రైఫిల్‌మ్యాన్ ఖాళీల భర్తీకి నిర్వహించనున్న నియామక రాత పరీక్ష అడ్మిట్‌కార్డులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 26,146 పోస్టులు భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగనున్నాయి. ప్రశ్నాపత్రం ఇంగ్లిష్, హిందీతోపాటు తెలుగుతో సహా మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో పరీక్ష జరుగుతుంది

దక్షిణాది రాష్ట్రాల్లో 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, నెల్లూరు, చీరాల, విజయనగరంలో పరీక్షలు కొనసాగనున్నాయి. రోజుకు నాలుగు షిఫ్టుల వారీగా 13 రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ-అడ్మిట్‌కార్డు కోసం sscsr.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఇతర వివరాలు అభ్యర్థులకు ఎస్ఎంఎస్ రూపంలో తెలియజేస్తారు. మరిన్ని వివరాలకు 044-28251139, 9445195946 నంబర్లను సంప్రదించాలి.

**ఐఐటీ హైదరాబాద్‌లో సమ్మర్ ఇంటర్న్‌షిప్**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,హైదరాబాద్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మొత్తం 200 మందికి ఇంటర్న్‌షిప్ అందిస్తారు. మహిళా అభ్యర్థులకు 50 శాతం ప్రత్యేక స్లాట్‌లను కేటాయించారు.

**ఇంటర్న్‌షిప్ వ్యవధి**

ఇంటర్న్‌షిప్ వ్యవధి 1-2 నెలలు అంటే మే 15, 2024 నుంచి జూలై 14, 2024 వరకు మాత్రమే ఉంటుంది. వసతి, భోజన సదుపాయం కల్పిస్తారు.

**ఫెలోషిప్**

రెండు నెలల పాటు సాగే ఈ ఇంటర్న్‌షిప్‌లో ఒక్కో ఇంటర్న్‌కు రూ.15,000ల చొప్పున చెల్లిస్తారు. ఒక నెలకు రూ. 7500, ఒకటిన్నర నెలలకు రూ. 10,000 చెల్లిస్తారు. ఒక నెల, ఒకటిన్నర నెల, పూర్తిగా రెండు నెలలు.. ఇంటర్న్‌లకు మూడు ఎంపికలను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిల్లో దేనినైనా ఎంచుకోవచ్చు.

దరఖాస్తుదారులకు ఈ క్రింది అర్హత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలి..

ఎమ్మెస్సీ ఫస్ట్ ఇయర్ (మ్యాథ్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ/బయాలజీ) లేదా ఎమ్‌ఏ ఫస్ట్ ఇయర్ చదువుతూ ఉండాలి. 2వ/3వ సంవత్సరం BTe/BDes (అన్ని బ్రాంచ్‌లు) చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 3వ/4వ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ BTech, MTech ప్రోగ్రామ్ చదివే వారు, CGPA స్కోర్ లో టాప్ 20% సాధించిన వారు అర్హులు.

దరఖాస్తు సమయంలో ఇన్‌స్టిట్యూట్ హెడ్/ప్రిన్సిపాల్ ద్వారా ధృవీకరించబడిన సర్టిఫికెట్ సమర్పించాలి. దరఖాస్తు చేసుకున్నవారు కనీసం ఒక నెలపాటు ఇంటర్న్‌గా చేయవల్సి ఉంటుంది. పార్ట్ టైమ్/ఆన్‌లైన్ ఇంటర్న్‌షిప్‌లు అనుమతించబడవు.

**ఎంపిక ప్రక్రియ ..**

అప్లికేషన్ల ప్రిలిమినరీ స్క్రీనింగ్, తర్వాత సంబంధిత డిపార్ట్‌మెంట్ ఎంపికలో డిపార్ట్‌మెంట్/మెంటర్ ఫ్యాకల్టీ వారీగా ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అకడమిక్ పనితీరు ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఇమెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఇంటర్న్‌ల తుది ఎంపిక జాబితా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

**ఎస్‌జీటీ పోస్టుల్లో 'బీఈడీ'కి అనుమతివ్వడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్..**

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. మొత్తం 6100 పోస్టుల్లో టీజీటీ, ఎస్‌జీటీ, ఎస్ఏ, పీజీటీ పోస్టులకు నియామక ప్రక్రియ చేపట్టింది. వీటిల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) పోస్టుల భర్తీలో బీఈడీ డిగ్రీ ఉన్న వారికి కూడా అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. 1 నుంచి 5వ తరగతులకు బోధించే ఎస్‌జీటీ పోస్టులకు బీఈడీ చేసిన వారిని అనుమతించడాన్ని సవాలు చేస్తూ ఫిబ్రవరి 15 హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. ఎస్‌జీటీ, బీఈడీ అభ్యర్థులకు సమాన అర్హత కల్పిస్తూ ఇచ్చిన నిబంధనను రద్దు చేయాలని కోరుతూ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

ఒకే రోజు రెండు పరీక్షలు..రాసేదెలా..

ఫిబ్రవరి 25న ఎస్‌బీఐ క్లర్కు పరీక్ష ఉంది. అదే రోజు గ్రూప్ 2 పరీక్షను ఏపీపీఎస్సీ నిర్వహిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అభ్యర్థులు అయోమయంలో పడిపోయారు. కొంతమంది అభ్యర్థులు రెండు పరీక్షలకు దరఖాస్తు చేసుకోవటంతో ఏదో ఒక పరీక్షకు మాత్రమే హాజరవ్వాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో ఎస్‌బీఐ క్లరికల్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారు హాల్‌టికెట్లను తమకు పంపిస్తే ఎస్‌బీఐ ఉన్నతాధికారును సంప్రదించి, పరీక్ష తేదిని మార్పిస్తామని ఏపీపీఎస్సీ ప్రకటించింది. వారందరికీ మార్చి 4న (మరో స్లాట్) పరీక్ష నిర్వహించేందుకు ఎస్‌బీఐ ఆమోదించినట్లు తెల్పింది. వివరాలకు appschelpdesk@gmail.comకు మెయిల్ చేయాలి.

## 563 పోస్టులతో తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు ఆన్‌లైన్‌లోదరఖాస్తులు స్వీకరించనున్నారు. గతంలో విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైంది. పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా సరైన నిబంధనలను పాటించకపోవడంతో హైకోర్టు రద్దు చేసింది. గత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టులతో పాటు కొత్తగా 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేసింది.




ఆన్‌లైన్‌లో అప్లికేషన్ల దరఖాస్తుల స్వీకరణ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14వ తేదీ వరకు ఉంటుంది.

అప్లికేషన్లు ఎడిట్ చేసుకునే అవకాశం- మార్చి 23 నుంచి 27 వ తేదీ వరకు ఉంటుంది.

ప్రిలిమినరీ పరీక్ష - మే/జూన్ 2024

మెయిన్స్- సెప్టెంబర్/అక్టోబర్ 2024

గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఇప్పుడు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. ఇప్పుడు మళ్లీ దరఖాస్తు చేసుకోకపోతే.. అలాంటి అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని టీఎస్‌పీఎస్సీ పేర్కొంది. అయితే గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి ఫీజు వసూలు చేయబోమని, ఉచితంగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇక కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే ఫీజు వసూలు చేయనున్నట్లు తెలిపారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు:**

డిప్యూటీ కలెక్టర్లు- 45 పోస్టులు

డీఎస్పీ- 115 పోస్టులు, సీటీవో- 48 పోస్టులు

ఆర్టీవో- 4 పోస్టులు,

జిల్లా పంచాయతీ అధికారి- 7 పోస్టులు

జిల్లా రిజిస్ట్రార్- 6 పోస్టులు

జైళ్ల శాఖలో డీఎస్పీ- 5 పోస్టులు

సహాయ కార్మిక అధికారి- 8 పోస్టులు

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్- 30 పోస్టులు

గ్రేడ్ -2 మున్సిపల్ కమిషనర్- 41 పోస్టులు

సాంఘిక సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు/జిల్లా అధికారులు- 3 పోస్టులు

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి- 5 పోస్టులు

జిల్లా గిరిజన సంక్షేమ అధికారి- 2 పోస్టులు

జిల్లా ఉపాధి కల్పన అధికారి (5 పోస్టులు

ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్- 20 పోస్టులు

అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ -38 పోస్టులు

అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్- 41 పోస్టులు

ఎంపీడీవో - 140 పోస్టులు

## నోటిఫికేషన్

### మే 17న తెలంగాణ పాలిసెట్

తెలంగాణ రాష్ట్రంలోనూ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఏప్రిల్ 22వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.250, ఇతర క్యాటగిరీలకు చెందిన విద్యార్థులు రూ.500 చొప్పున ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రూ.100 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తులు అనుమతిస్తారు. రూ.300 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 2024 మే 17వ తేదీన పాలిసెట్ 2024 పరీక్ష నిర్వహిస్తారు. పాలిసెట్ నిర్వహించిన 12 రోజుల్లోగా ఫలితాలను వెల్లడిస్తారు. 2024 మే నెలాఖరుకు పాలిసెట్ 2024 ఫలితాలు వెలువడనున్నాయి. పాలిసెట్ 2024కు సంబంధించి ఏదైనా సందేహాలు ఉంటే 040-23222192 నంబరును ఫోన్ ద్వారా సంప్రదించాలి. లేదా polycet-te@telangana.govi.inకు మెయిల్ చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

### ఏపీ పాలిసెట్ 2024 నోటిఫికేషన్

2024-25 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ పాలిసెట్- 2024 నోటిఫికేషన్‌ను రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి విడుదల చేసింది. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. దరఖాస్తులకు ఏప్రిల్ 5వ తేదీని చివరి తేదీగా. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో వివిధ డిప్లొమా కోర్సుల్లో అడ్మిషన్లు కల్పించనున్నారు. ఏప్రిల్ 27వ తేదీన పరీక్ష నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ లోకి వెళ్లి పూర్తి వివరాలను చూడొచ్చు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతోపాటు ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో పది పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం కింద ఓబీసీ విద్యార్థులు రూ. 400, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ. 100 చెల్లించవల్సి ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు..**

ఏపీ పాలిసెట్ దరఖాస్తులకు ప్రారంభ తేదీ: ఫిబ్రవరి 20, 2024.

ఆన్ లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 5, 2024.

పాలిసెట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 27, 2024.

## ఫలితాలు...

**ఎస్‌బీఐ క్లర్కు ప్రిలిమ్స్ ఫలితాలు**

జూనియర్ అసోసియేట్ (క్లర్క్) ఉద్యోగాల ప్రాథమిక పరీక్ష (ప్రిలిమ్స్) ఫలితాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 16న విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి అధికారిక వెబ్‌సైట్ లో ఫలితాలను చూసుకోవచ్చు. ఈ పరీక్షను ఈ ఏడాది జనవరి 5, 6, 11, 12 తేదీల్లో నిర్వహించారు. మొత్తం 8773 క్లర్క్ పోస్టుల భర్తీకి ఎస్బీఐ నియామక ప్రక్రియ చేపడుతోంది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ సర్కిల్లో 525 పోస్టులు, అమరావతి సర్కిల్లో 50 పోస్టులు ఉన్నాయి. ప్రిలిమ్స్ పరీక్షకు దేశ వ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఫిబ్రవరి 25, మార్చి 4 తేదీల్లో ప్రధాన పరీక్ష (మెయిన్స్) నిర్వహిస్తారు.

**తెలంగాణ డిగ్రీ లెక్చరర్ పోస్టుల ఫలితాలు విడుదల..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో 793 లెక్చరర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను గురుకుల నియామక బోర్డు ఫిబ్రవరి 15న ప్రకటించింది. మొత్తం 22 సబ్జెక్టులకు ఆ పరీక్షను నిర్వహించింది. రాత పరీక్షల్లో ప్రతిభ చూపిన అభ్యర్థులను సబ్జెక్టుల వారీగా 1:2 నిష్పత్తిలో ఎంపిక చేసి, జాబితాలను వెల్లడించింది. అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలనతో పాటు డెమో తరగతుల నిర్వహణకు కూడా బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలు కూడా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. వీరికి డెమో తరగతులు ఫిబ్రవరి 22 నాటికి పూర్తిచేస్తారు.

**సీటెట్ 2024 ఫలితాలు...**

సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) జనవరి-2024 ఫలితాలను సీబీఎస్ఈ విడుదల చేసింది. జనవరి 21న దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. సీటెట్ పరీక్ష ఏటా రెండుసార్లు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి కోసం నిర్వహిస్తారు. రెండో పేపర్ ఆరు నుంచి 9వ తరగతి వరకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్‌లో ఒక్కసారి స్కోర్ సాధిస్తే అది లైఫ్‌లాంగ్‌వ్యాలిడిటీ కలిగి ఉంటుంది. సీటెట్‌లో స్కోర్ సాధించిన వారు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు.

# ఆంధ్రప్రదేశ్ నూతన జిల్లాల వివరాలు

(గత సంచిక తరువాయి... )

**12. కృష్ణా జిల్లా**


❍ విస్తీర్ణం : 3, 775 చ.కి.మీ.
❍ జిల్లా కేంద్రం : మచిలీపట్నం
❍ జనాభా : 17.35 లక్షలు
❍ మండలాలు : 25
❍ రెవిన్యూ డివిజన్లు : గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు.
❍ కూచిపూడి నృత్యం జన్మస్థలం
❍ కృష్ణనది ప్రవహించడం వలన కృష్ణా పేరు వచ్చింది.
❍ **పర్యాటక ప్రాంతాలు :**
పాండురంగ స్వామి దేవాలయం, మచిలీపట్నం.
మొవ్వ వేణుగోపాలస్వామి దేవాలయం.
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానం, మోపిదేవి.
మసులా బీచ్ ఫెస్టివల్ (మచిలీపట్నం – మంగిన పూడి బీచ్)
❍ జిల్లాలోని 3 చక్కెర కర్మాగారాలు :
1.ఉయ్యూరు వద్ద కె.సి.పి. షుగర్స్
2.హనుమాన్ జంక్షన్ వద్ద డెల్టా షుగర్స్
3.చల్లపల్లి సమీపంలో లక్ష్మీపురం వద్ద షుగర్స్ ఫ్యాక్టరీ
❍ పెడకళ్ళెపల్లి (దీనిని దక్షిణ బెనారస్ అని పిలుస్తారు). కృష్ణానది ఒడ్డున ఉంది.
❍ మచిలీపట్నంను పూర్వం బందరు అని పిలిచేవారు. కలంకారీ పెయింటింగ్స్‌కు ప్రసిద్ధి.
❍ ప్రముఖులు : రఘుపతి వెంకటరత్నం నాయుడు, నందమూరి తారకరామారావు, అక్కినేని నాగేశ్వర రావు, పింగళి వెంకయ్య, ఘంటశాల.

**13. ఎన్టీఆర్ జిల్లా.**

❍ జిల్లా కేంద్రం : విజయవాడ
❍ విస్తీర్ణం : 3,316 చ.కి.మీ.
❍ జనాభా : 22.19 లక్షలు
❍ నందిగామ కొండ (కొండపల్లి), జమ్ములవాయిదుర్గం, మొగల్రాజపురం, ఇంద్రకీలాద్రి కొండలు ప్రముఖమైనవి.
❍ నదులు : కృష్ణా, బుడమేరు, మున్నేరు, తమ్మిలేరు
❍ కొండపల్లి కొయ్యబొమ్మలకు ప్రసిద్ధి గాంచిన జిల్లా.
❍ దేశంలోని 4వ అతిపెద్ద బస్సు టెర్మినల్ మరియు ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద బస్సు స్టేషన్ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (తెలుగు శాతవాహన ప్రయాణ ప్రాంగణం అని కూడా పిలుస్తారు)-విజయవాడ.
❍ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం మరియు స్మృతివనం విజయవాడలో ఏర్పాటు చేశారు.
❍ పర్యాటక కేంద్రాలు : కనకదుర్గ గుడి (ఇంద్రకీలాద్రి పర్వతం)
❍ కొండపల్లి కోట (ముసునూరి కమ్మరాజుల కాలంలో ఏర్పాటు)
❍ భవానీ దీవి (కృష్ణానది మధ్యలో), విక్టోరియా జూబ్లీ మ్యూజియం.
❍ ప్రకాశం బ్యారేజీ, మొగల్రాజపురం గుహలు
❍ వేదాద్రి (నరసింహుని ఐదు రూపాలు పూజించబడుతున్నాయి).
❍ తిరుపతమ్మ ఆలయం (పెనుగంచిప్రోలు), కొండపల్లి కోట.

**14. గుంటూరు జిల్లా**

❍ జిల్లా కేంద్రం : గుంటూరు
❍ విస్తీర్ణం : 2443 చ.కి.మీ.క
❍ జనాభా : 20.91 లక్షలు
❍ మండలాలు : 18
❍ మిర్చి పరిశోధన కేంద్రం 'లాం' లో ఉంది.
❍ పొగాకు బోర్డు గుంటూరులో ఉంది.
❍ కొండవీటి దుర్గం కీర్తి గాంచింది.
❍ కొల్లూరు గ్రామం కృష్ణ నది ఒడ్డున ప్రఖ్యాతి గాంచిన కోహినూర్ వజ్రం వెలికితీసినట్లు చెప్తారు.
❍ మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఉంది.
❍ ప్రముఖులు : ఆచార్య ఎన్.జి.రంగా (కృషి కౌర్ లోక్ పార్టీని స్థాపించారు.)
❍ ఉప్పలపాడు పక్షుల అభయారణ్యం.
❍ పెదకాకానిలో కాకాని మల్లేశ్వరస్వామి ఆలయానికి ప్రసిద్ధి.
❍ చేబ్రోలులో చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం.
❍ ఉండవల్లి గుహముఖంపై 'ఉత్పత్తి పిడుగు' అనే లేఖనం ఉంది.
❍ పసుపు మార్కెట్ యార్డు దుగ్గిరాల.




## జనరల్ నాలెడ్జ్

**15. పల్నాడు**

❍ జిల్లా కేంద్రం : నర్సరావుపేట
❍ విస్తీర్ణం : 7,298 చ.కి.మీ.
❍ జనాభా : 20.42 లక్షలు
❍ అమరావతిలో అమరేశ్వరాలయం. పంచారామాల్లో ఒకటిగా కీర్తి పొందింది. అమరావతి పూర్వం ధాన్యకటకమని, ధరణికోట అనే పేర్లు కలవు.
❍ కోటప్పకొండను గద్దలచోడు అని పిలుస్తారు.
❍ కోటప్పకొండ తిరునాళ్ళకు ఏపీ ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదాను కల్పించింది.
❍ ఎత్తిపోతల జలపాతం చంద్రవంక నదిపై ఉంది.
❍ కొండవీడు కోట ముఖ్యమైన పురాతన కోటను ప్రోలయ వేమారెడ్డి నిర్మించాడు.
❍ కారంపూడి వద్ద పల్నాటి యుద్ధం శైవులు, వైష్ణవుల మధ్య జరిగింది.
❍ రాక్షస బండను పురావస్తుశాఖ రక్షిత ప్రదేశంగా ప్రకటించింది.
❍ ప్రముఖులు : వావిలాల గోపాలకృష్ణయ్య (ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.
❍ గుర్రం జాషువా (బిరుదులు : నవయుగ చక్రవర్తి, కవికోకిల, విశ్వకవి సామ్రాట్)
❍ గుత్తికొండ గుహలు – కారంపూడి
❍ అగ్నిగుండాల వద్ద రాగి గనులు ఉన్నాయి.
❍ రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రత రెంటచింతలలో నమోదు అవుతుంది.

**16. బాపట్ల**

❍ జిల్లా కేంద్రం : బాపట్ల
❍ విస్తీర్ణం : 3,829 చ.కి.మీ.
❍ జనాభా : 15.87 లక్షలు
❍ మండలాలు : 25
❍ బాపట్లలోని జీడిపప్పు పరిశోధనా కేంద్రం కలదు.
❍ చీరాల మేలురకం వస్త్రాలకు ప్రసిద్ధి.
❍ ప్రాంతాలు : భావనారాయణస్వామి దేవాలయం, సూర్యలంక బీచ్, ఓడరేవు బీచ్, రామాపురం బీచ్, మోటుపల్లి ఓడరేవు, నిజాంపట్నం, ఫిషింగ్ హార్బర్, భట్టిప్రోలు మణికేశ్వరం.
❍ చీరాల-పేరాలఉద్యమం ఈ ప్రాంతంలోనే జరిగింది.
❍ వ్యవసాయ కళాశాల బాపట్ల.
❍ నిజాంపట్నం షిప్పింగ్ హార్బర్
❍ ప్రముఖులు: రాయప్రోలు సుబ్బారావు (భజగోవిందను తెలుగులోనికి అనువదించినారు).
❍ అడుసుమిల్లి శ్రీనివాసరావు (హిందూ యువజన సంఘం పేరిట ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసారు)
❍ చిత్తూరు నాగయ్య : ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో పాల్గొన్నారు.

**17. ప్రకాశం**

❍ జిల్లా కేంద్రం : ఒంగోలు
❍ విస్తీర్ణం : 14,322 చ.కి.మీ.
❍ జనాభా : 22.88 లక్షలు
❍ తక్కెళ్ళపాడులో ఎన్టీఆర్ మానస సరోవరం కలదు.
❍ ప్రాజెక్టులు : గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, కంభం చెరువు, మోపాడు ప్రాజెక్టు, రాళ్ళపాడు ప్రాజెక్టు, వీఆర్ కోట, ఆనకట్ట.
❍ సింగరకొండదేవాలయం, త్రిపురాంతకం, చందవరం (బౌద్ధారామం), చెన్నకేశవ ఆలయం (మార్కాపురం), భైరవకోన (జలపాతం).
❍ నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయం.
❍ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం (అద్దాల మండపానికి ప్రసిద్ధి)
❍ పాకల బీచ్ సింగరాయకొండ మండలంలో కలదు.
❍ ప్రముఖులు : టంగుటూరి ప్రకాశం పంతులు (ఆంధ్ర కేసరి), ఉన్నవ లక్ష్మీ నారాయణ (మాలపల్లి అనే నవల రచయిత), షేక్ చిన మౌలానా (నాదస్వర విద్వాంసుడు)
❍ సింగరాయకొండ ఆలయాన్ని దక్షిణ సింహాచలంగా అభివర్ణిస్తారు.
❍ భైరవకోన క్షేత్రం (ఇందులో మొత్తం 8 గుహలు ఉన్నాయి).

**18. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా**

❍ జిల్లా కేంద్రం : నెల్లూరు
❍ విస్తీర్ణం : 10,441 చ.కి.మీ.
❍ జనాభా : 24.697 లక్షలు
❍ మండలాలు : 38
❍ జిల్లాలోని బీచ్‌లు : మైపాడు, కోడూరు బీచ్‌లు
❍ మైకా ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన జిల్లా నెల్లూరు మండలం
❍ రొట్టెల పండుగకు ప్రసిద్ధి చెందిన జిల్లా
❍ ప్రాజెక్టులు : సోమశిల రిజర్వాయర్, కండలేరు రిజర్వాయర్, గండిపాలెం ప్రాజెక్టు, కనిగిరి రిజర్వాయర్
❍ పర్యాటక ప్రదేశాలు : మాలకొండ (శ్రీ మాల్యాద్రి, లక్ష్మీ నరసింహస్వామి), జొన్నవాడ (శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షి దేవాలయం)
❍ పెంచలకోన (నరసింహస్వామి), పెంచలకోన జలపాతం
❍ తల్పగిరి (ఈ దేవాలయం మొదట శ్రీ వైకుంఠంగా పిలవబడేది)
❍ బహా షహీద్ దర్గా (రొట్టె పండగ ప్రసిద్ధి చెందినది)
❍ రామతీర్థం, సంఘం, కృష్ణపట్నం ఓడరేవు (తొలి గ్రీన్‌ఫీల్డ్ ఓడరేవు),ఉదయగిరి కోట.
❍ ప్రముఖులు :పొట్టి శ్రీరాములు, బెజవాడ గోపాలరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య.

**19. కర్నూలు జిల్లా**

❍ జిల్లా కేంద్రం : కర్నూలు
❍ జనాభా : 22.717 లక్షలు
❍ విస్తీర్ణం : 7,980 చ.కి.మీ.
❍ మండలాలు : 26
❍ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు (1953లో) రాజధాని కర్నూలు
❍ కర్నూలు తుంగభద్ర నది ఒడ్డున కలదు.
❍ ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి.
❍ రాయలసీమ పేపరు మిల్లు గోందిపర్ల వద్ద 1974లో స్థాపించారు.
❍ ఓర్వకల్లు విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారు.
❍ ప్రాజెక్టులు : గాజుల దిన్నె (సంజీవయ్య సాగర్), మాధవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కె.సి. కెనాల్, బసలదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, గురు రాఘవేంద్ర ప్రాజెక్టు, సుంకేసుల ఆనకట్ట.
❍ పర్యాటక ప్రాంతాలు : మంత్రాలయం, కొండారెడ్డి కోట, శ్రీ రూపాల సంగమేశ్వర జగన్నాథ గట్టు ఆలయం, నవాబ్ బంగ్లా, శ్రీ చౌడేశ్వర దేవి ఆలయం, బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయం
❍ ప్రముఖులు : కోట్ల విజయ భాస్కర రెడ్డి, దామోదరం సంజీవయ్య

**20. నంద్యాల జిల్లా**

❍ జిల్లా కేంద్రం : నంద్యాల
❍ విస్తీర్ణం : 9,682 చ.కి.మీ.
❍ జనాభా : 17..818 లక్షలు
❍ మండలాలు : 29
❍ నల్లమల కొండలు, ఎర్రమల కొండలు, ప్రముఖ పర్వత శ్రేణులు.
❍ నంద్యాల పట్టణం కుందూ నది ఒడ్డున కలదు.
❍ ప్రాంతీయ పత్తి పరిశోధనా కేంద్రం నంద్యాల పట్టణంలో కలదు.
❍ రాయలసీమ షుగర్ లిమిటెడ్ నంద్యాల సమీపంలోని అయ్యలూరు మెట్ట వద్ద 1983లో నిర్మించారు.
❍ శ్రీశైలం ఆనకట్ట ఈ జిల్లాలో సున్నిపెంట వద్ద కలదు.
❍ ప్రాజెక్టులు : అలగనూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ............... రిజర్వాయర్, శివభాష్యం సాగర్.
❍ పర్యాటక ప్రదేశాలు : శ్రీశైలం (ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది.)
❍ మహానంది : నవ నందిలలో మహానంది ఒకటి.
❍ అహోబిలం : లక్ష్మీ నరసింహస్వామి ఆలయం (భవనాశి నది)
❍యాగంటి శ్రీయాగంటి ఉమామహేశ్వర ఆలయం.
బగనానపల్లి : (బంగినపల్లి మామిడిపళ్ళు అనిపిలుస్తారు)
❍శ్రీ వీరబ్రహ్మంగారు ఈ ప్రాంతంలో సుప్రసిద్ధ దైవం.
❍వాల్మీకి గుహలు బోయవాండ్లపల్లి గ్రామం.
❍శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయం శివాలయం.
❍బెలూం గుహలు
❍రోళ్ళపాడు అభయారణ్యం – బట్టమేకల పక్షి

**21. అనంతపురం**

❍ జిల్లా కేంద్రం : అనంతపురం
❍ విస్తీర్ణం : 10,205 చ.కి.మీ.
❍ జనాభా : 22.411 లక్షలు
❍ మండలాలు : 31
❍ జిల్లాలోని వజ్రకరూరు వజ్రాల వెలికితీతకు ప్రసిద్ధి.

(మిగతా 11వ పేజీలో..)



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.**

ఎ. కేంద్రపశుసంవర్ధకశాఖ 2021-22కు సంబంధించి 20వ పశుగణన నివేదికను విడుదల చేసింది.

బి. దేశంలో అత్యధికంగా గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణా మొదటిస్థానంలో నిలిచింది.

సి. 1.78 కోట్ల గొర్రెలతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో కలదు.

డి. గుడ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానం మరియు తెలంగాణా రెండవ స్థానంలో కలవు.

1. ఎ,బి,సి సరైనవి 2. బి,సి,డి సరైనవి
3. ఎ,బి సరైనవి 4. పైవన్నీ సరైనవి.

**2. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**

**ఎ. కాకతీయరాణి రుద్రమదేవి మరణ కాలాన్ని తెలియజేసే శాసనం పల్నాడు జిల్లాలోని కృష్ణానది ఒడ్డున లభ్యం అయింది.**

**బి. ఈశాసనం ద్వారా రుద్రమదేవి 1287వ సంవత్సరం నవంబరు మాసంలో చనిపోయినట్లు భావిస్తున్నారు.**

1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ,బి సరైనవి 4. ఎ,బి సరైనవి కావు

**3. మెర్యూరియల్ రైజ్ ఆఫ్ తెలంగాణా పుస్తకాన్ని ఆవిష్కరించిన వారు ఎవరు?**

1. ఎనుముల రేవంత్ రెడ్డి
2. కల్వకుంట్ల చంద్రశేఖరరావు 3. హరీష్ రావు
4. కెటిఆర్.

**4. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాన్ని గుర్తించండి.**

1. నోబెల్ పురస్కారాలు 2023 సంబంధించి వైద్యరంగంలో కటాలిన్ కారికో మరియు పియారీ అగోష్టి పురస్కారం అందుకున్నారు.

2. నోబెల్ శాంతి బహుమతిని ఇరాన్ దేశానికి చెందిన నర్గీస్ మొహమ్మది అందుకోవటం జరిగినది. ఈ శాంతి బహుమతిని అక్టోబరు 5, 2023న ప్రకటించారు.

3. నానో టెక్నాలజీకి సంబంధించి క్వాంటం డాట్స్‌ను ఆవిష్కరించినందుకు రసాయనశాస్త్ర విభాగంలో 4గురు నోబెల్ బహుమానం పొందారు.

4. లెబర్ మార్కెట్లో మహిళా ఆర్థిక ఉత్పాదక శక్తిపై పరిశోధన చేసినందుకు గాను ఆర్థికశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ జోన్ ఓలాన్ నోబెల్ పురస్కారం అందుకున్నారు.

1. 1,2,3 సరైనవి 2. 2,3,4 సరైనవి
3. 1,3,4 సరైనవి 4. పైవన్నీ సరికానివి

**5. ఈ క్రింది వాటిని జతపరచండి**

| **నోబెల్ ప్రైజ్ కేటగిరి** | **ప్రకటించిన తేదీలు** |
|---|---|
| 1. మెడిసిన్ | ఎ. 9, అక్టోబరు 2023 |
| 2. భౌతికశాస్త్రం | బి. 5, అక్టోబరు 2023 |
| 3. ఆర్థిక శాస్త్రం | సి. 2, అక్టోబరు 2023 |
| 4. సాహిత్యం | డి. 3, అక్టోబరు 2023 |
| 5. రసాయనశాస్త్రం | ఇ. 4, అక్టోబరు 2023 |

1. సి,ఇ,డి,ఎ,బి 2. సి,డి,ఎ,బి,ఇ
3. సి,డి,బి,ఎ,ఇ 4. సి,డి,ఎ,బి,ఇ

**6. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని సెప్టెంబరు 2న విజయవంతంగా ప్రయోగించింది. మరైతే ఏ వాహక నౌక ద్వారా ఆదిత్య ఎల్1ను ఇస్రో విజయవంతంగా నింగిలోకి పంపించడం జరిగింది?**

1. పి.ఎస్.ఎల్.వి. సి-55
2. పి.ఎస్.ఎల్.వి. సి-56 3. పి.ఎస్.ఎల్వి. సి-57 4. పి.ఎస్.ఎల్.వి. సి-58

**గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో ఐదు సబ్జెక్టులు -150 మార్కులు**

ప్రిలిమ్స్‌లో ఐదు సబ్జెక్టులున్నాయి. అవి ఇండియన్ హిస్టరీ, జాగ్రఫీ (భారత, ఎ.పి. జాగ్రఫీ). ఇండియన్ సొసైటీ, మెంటల్ ఎబిలిటీ, కరంట్ అఫైర్స్. ఒక్కో సబ్జెక్టుకి 30 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది. ప్రజ గత సంచికలలో హిస్టరీ, ఇండియన్ సొసైటీ, జాగ్రఫీ నమూనా ప్రశ్నలు ఇచ్చినందున ఈ సంచికలో కరంట్ అఫైర్స్, ఎ.పి. జాగ్రఫీ, మెంటల్ ఎబిలిటి నమూనా ప్రశ్నలు ఇస్తున్నాం.. గమనించండి.


**7. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?**

1. దేశంలో పులుల సంఖ్య పెరిగిందని ఇటీవల కేంద్రం ప్రకటించడం జరిగింది. 2006లో 1,411 పులులు ఉండగా 2022 నాటికి ఈ సంఖ్య 3,683కి పెరిగిందని వెల్లడించింది.

2. ఇండియాలో సుమారు 150 ఎలిఫెంట్ కారిడార్లు ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. అత్యధికంగా పశ్చిమబెంగాల్‌లో 26 కారిడార్స్ ఉన్నాయి.

3. గత ఏడు సంవత్సరాలలో మూల్యాంకనం చేసిన 359 పక్షి జాతులలో 40% క్షీణించాయని భారత్‌లోనే పక్షుల స్థితి పేరుతో వెలువరించిన నివేదిక వెల్లడించింది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 & 2 మాత్రమే 4. 2 & 3 మాత్రమే



**8. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ అసెంబ్లీ మున్సిపల్ పంచాయితీ ఎన్నికల నిర్వహణ సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు 8మంది సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని కేంద్రం నియమించింది. ఈ కమిటీలో సభ్యులు కానివారు ఎవరు?**

1. రామ్నాథ్‌కోవింద్, అమిత్‌షా, గులాబ్ నబీ ఆజాద్
2. ఎన్.కె. సింగ్, అమిత్‌షా, రామ్నాద్ కోవింద్
3. అధీర్ రంజన్ చౌదరి, అమిత్‌షా, హరీష్ సాలే&వ్
4.రాజ్‌నాథ్‌సింగ్, ఆదిరంజన్ చౌదరి, వెంకయ్య నాయుడు

**9. చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడుపై ఆక్సిజన్, సల్ఫర్ మాత్రమే కాకుండా పలు ఖనిజాలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఆ ఖనిజాలకు సంబంధించిన సరైన జతను గుర్తించండి.**

1. కాల్షియం, ఐరన్ 2. ఐరన్, క్రోమియం
3. టైటానియం, మాంగనీస్ 4. ఐరన్, సిలికాన్
1. 1,2,3 మాత్రమే 2. 2,3,4 మాత్రమే
3. 1,3,4 సరికానివి 4. పైవన్నీ సరైనవే.

**10. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.**

1. ప్రపంచంలో 100 అత్యధిక కాలుష్య నగరాలలో 65 నగరాలు భారత్‌లోనే ఉన్నట్లు స్విట్జర్లాండ్‌కు చెందిన ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యు ఎయిర్ ప్రకటించింది.

2. ప్రపంచ వాయు నాణ్యత నివేదిక 2022 ప్రపంచంలోనే నాలుగు అత్యంత కలుషిత నగరంగా రెండు అత్యంత కలుషిత రాజధానిగా ఢిల్లీ నిలిచింది.

3. ప్రపంచంలో 20 అత్యంత కాలుష్య ప్రాంతాలలో మహారాష్ట్రలోని భీవండి మూడవ స్థానంలో నిలిచింది. 4వ స్థానంలో దర్భంగా, 6వ స్థానంలో ఏడవస్థానంలో అసోపూర్ ఉన్నాయి.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి.

**11. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**

1. ఆడపిల్లల జననాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం మిషన్ శక్తి కింద ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకాన్ని రూపొందించింది.

2. ఈ పథకం కింద రెండవసారి గర్భం దాల్చినపుడు ఆడపిల్ల పుడితే వారికి రూ.6,000 ఆర్థిక సహాయం అందిస్తారు.

3. 2022 జూన్ నుంచే ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి.

**12. మొదటి యాంటీ సబ్ మెరైన్ వార్‌ఫేర్ 'అర్నలా' ను ఎక్కడ ఆవిష్కరించారు?**

1. గుజరాత్ 2. ముంబై
3. చెన్నై 4. విశాఖపట్నం.

**13. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రంలోని అస్సాంలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో తేజ్ పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గల యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఆ యుద్ధ విమానం ఏది?**

1. మిగ్ 29 2. తేజస్ 24
3. సుఖోయ్ 30 4. మిగ్ 21

**14. 2023 జనవరి 1 నాటికి భారతదేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య?**

1. 94.50 కోట్లు 2. 90.50 కోట్లు
3. 97.45 కోట్లు 4. 92.85 కోట్లు

**15. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**

1. మనోజ్‌సోని 2. జగదీష్ కుమార్
3. గీతాంజలి అయ్యర్ 4. సెల్లీ ఒబెరాయ్

**16. గ్లోబర్ ఫైర్ పవర్ నివేదికకు సంబంధించి మిలటరీ సామర్థ్యంలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన దేశాలు?**

1. రష్యా, భారత్, చైనా 2. రష్యా, చైనా, భారత్
3. రష్యా, అమెరికా, చైనా 4. అమెరికా, రష్యా, చైనా

**17. రాష్ట్రపతి భవన్‌లోని మొగల్ గార్డెన్స్ పేరును ...........గా మార్చారు.**

1. అమృతభారత్ ఉద్యాన్ 2. భారతీయ భవన్
3. అమృత ఉద్యాన్ 4. భారతీయ సన్నిధాన్

**18. అత్యంత అరుదైన తెలుపురంగు జింకపిల్ల కటర్నియా ఘాట్ వైల్డ్ లైఫ్ సాంక్చరీలో కనిపించింది. అయితే ఇది ఏ రాష్ట్రంలో కలదు?**

1. మధ్యప్రదేశ్ 2. గుజరాత్
3. ఉత్తరప్రదేశ్ 4. కేరళ

**19. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.**

1.2030 నాటికి స్పేస్‌టూరిజంను అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఇస్రో చర్యలు తీసుకుంటుందని ఇస్రో ఛైర్మన్ ఎన్. సోమనాథ్ పేర్కొన్నారు.

2. ఇందుకు ఒక్కో పర్యాటకుడు నుండి ఇస్రో ఐదు కోట్లు వరకు వసూలు చేయనుంది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 & 2 మాత్రమే 4. రెండూ సరికానివి

**20. ప్రజలకు ఆరోగ్య హక్కు కల్పిస్తూ ఏ ప్రభుత్వం నూతనంగా రైట్ టు హెల్త్ చట్టాన్ని తీసుకురావటం జరిగింది?**

1. ఆంధ్రప్రదేశ్ 2. తెలంగాణా
3. మధ్యప్రదేశ్ 4. రాజస్థాన్

**21. 17వ ప్రవాసి భారతీయ దివస్ 2023 సదస్సును జనవరి 8 నుండి 10 వరకు ఎక్కడ నిర్వహించడం జరిగింది?**

1. మధ్యప్రదేశ్ 2. ఉత్తరప్రదేశ్
3. న్యూఢిల్లీ 4. బెంగుళూరు

**22. జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలంపియాడ్ 2023లో భారత విద్యార్థులు పొందిన స్వర్ణ, రజిత పతకాలు వరుసగా?**

1. రెండు, మూడు 2. మూడు, రెండు
3. మూడు, ఒకటి 4. ఒకటి, మూడు

**23. రొటేషన్ పద్ధతిలో జి20కి అధ్యక్షత వహించే దేశాలకు సంబంధించి 2024, 2025, 2026లో జి-20 సమావేశాలకు నేతృత్వం వహించే దేశాలను వరుసగా గుర్తించండి?**

1. అమెరికా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్
2. బ్రెజిల్, దక్షిణాఫ్రికా, అమెరికా
3. బ్రెజిల్, అమెరికా, రష్యా
4. అమెరికా, చైనా, జపాన్

**24. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి.**

1. బ్రిక్స్ గ్రూపులో కొత్తగా 6 దేశాలు చేరాయి.

2. బ్రిక్స్ గ్రూపులో కొత్తగా చేరిన ఆరు దేశాలు అర్జెంటీనా, ఈజిప్ట్, ఇరాన్, సౌదీ అరేబియా, ఇథియోపియా, కువైట్. ఈ జాబితాలో కలవు.

3. దక్షిణాఫ్రికాలో జరిగిన సదస్సులో సభ్యదేశాలు ఈ అంశాన్ని ధ్రువీకరించాయి.

4. 2024 జనవరి 10 నుండి నూతన దేశాలకు సభ్యత్వం లభిస్తుంది.

1. 1 & 2 మాత్రమే 2. 1 & 3 మాత్రమే
3. 2 & 4 మాత్రమే 4. పైవన్నీ సరైనవి.

**25. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధిరేటు ఏప్రిల్ జూన్ త్రైమాసికంలో ఎంతగా నమోదు కావటం జరిగింది?**

1. 7.8% 2. 6.1% 3. 6.7% 4. 7.2%

**26. జి20 ఈ ఏడాది సదస్సుకు సంబంధించిన థీమ్ ?**

1. ఒక భూమి, ఒక కుటుంబం, ఒక్కటే నినాదం
2. ఒక భూమి, ఒక కుటుంబం, ఒక్కటే భవిష్యత్
3. ఒక భూమి, ఒకే భవిష్యత్తు, ఒక కుటుంబం
4. ఒక కుటుంబం, ఒకే భూమి, ఒకే భవిష్యత్తు

**27. దేశరాజధాని ఢిల్లీలో నిర్వహించిన జి20 సదస్సుకు హాజరైనటువంటి ప్రముఖులకు సంబంధించి సరికాని జతను గుర్తించండి?**

1. కెనడా ప్రధాని - జస్టిస్ ట్రూడో
2. ఆస్ట్రేలియా ప్రధాని - ఆంథోని అల్బనీస్
3. జపాన్ ప్రధాని - షెహాభాజ్ షరీఫ్
4. బ్రిటన్ ప్రధాని - రిషి సునాక్

**28. కరోనా వైరస్‌ను చైనా ఉద్దేశపూర్వకంగానే లీక్ చేసిందని ఆ దేశ వైరాలజిస్ట్ ప్రజావేగు ప్రకటించారు. అయితే అతని పేరు?**

1. లీ-కి యోంగ్ 2. లీ మెంగ్‌యాన్
3. లీ మెంగ్ చుంగ్ 4. లీ వాంగ్ చుంగ్

# APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ ప్రశ్నలు

**29. జీ7 సదస్సులో పాల్గొనేందుకు జపాన్ వెళ్ళిన ప్రధాని మోడీ క్రింది వారిలో ఎవరి యొక్క విగ్రహాన్ని జపాన్‌లోని హిరోషిమా పట్టణంలో ఆవిష్కరించడం జరిగింది?**
1. సర్దార్ వల్లభాయ్ పటేల్
2. రవీంద్రనాథ్ ఠాగూర్ 3. మహాత్మాగాంధీ
4. జవహర్‌లాల్‌నెహ్రూ

**30. చంద్రునిపై నీటి జాడలు శాశ్వతంగా నీడ, చీకటి ఉన్న ప్రదేశాలను అన్వేషించడానికి ఏ దేశాలు సంయుక్తంగా లూపెక్స్ మిషన్‌ను చేపట్టాయి?**
1. ఇండియా - అమెరికా
2. ఇండియా - జపాన్ 3. అమెరికా - జపాన్
4. జపాన్ - జర్మనీ

**31. 95వ ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అత్యధికంగా ఎవ్రీథింగ్ ఎవరీ వేర్ ఆల్ ఎట్ వన్స్ చిత్రానికి ఉత్తమ చిత్రంతో పాటు మొత్తం ఎన్ని అవార్డులు లభించాయి?**
1. 7 2. 5 3. 9 4. 4

**32. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుతో హాటెస్ట్ డేగా రికార్డు సృష్టించినది?**
1. జులై 3 2. మే 14
3. జూన్ 7 4. ఏప్రిల్ 23

**33. ఇటీవల అర్జెంటీనా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వారు?**
1. జేవియర్ మిలి 2. టేలర్ స్విఫ్ట్
3. అన్నై ఎల్‌హులియర్ 4. షణ్ముఖరత్నం

**34. 2023 టైం మ్యాగజైన్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైనటువంటి టేలర్ స్విఫ్ట్ ఏ దేశానికి చెందిన ప్రముఖ నటి?**
1. అమెరికా 2. జపాన్
3. చైనా 4. బ్రిటన్

**35. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఇటీవల హైదరాబాద్‌లో నిర్మించడం జరిగింది. అయితే ఈ యొక్క విగ్రహం ఎత్తు?**
1. 120 అడుగులు 2. 125 అడుగులు
3. 130 అడుగులు 4. 135 అడుగులు

**36. ఇస్రో శాస్త్రవేత్త లలితాంబికకు ఇటీవల ఏ దేశ అత్యున్నత పౌర పురస్కారం లభించింది?**
1. ఫ్రాన్స్ అత్యున్నత పౌర పురస్కారం
2. ఫ్రెంచ్ పౌర గౌరవ పురస్కారం
3. బ్రిటన్ పౌర గౌరవ పురస్కారం
4. జర్మనీ అత్యున్నత పౌర పురస్కారం

**37. భారత యువ చెస్ ప్లేయర్ ఆర్. వైశాలికి ఏ దేశంలో జరిగిన బ్రైగెట్ ఓపెన్ లో టైటిల్ గెలవడం ద్వారా గ్రాండ్ మాస్టర్ హోదా దక్కింది?**
1. ఫ్రెంచ్ 2. జర్మనీ
3. స్పెయిన్ 4. దుబాయ్

**38. కేంద్ర సాహిత్య అకాడమీ 2023 పురస్కారం అందుకున్న ప్రముఖ తెలుగు రచయిత పతంజలి శాస్త్రి ఏ జిల్లాకు చెందినవారు?**
1. తూర్పు గోదావరి 2. పశ్చిమగోదావరి
3. అంబేద్కర్ కోనసీమ 4. శ్రీకాకుళం

**39. తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించినటువంటి మక్కలుదన్ ముతల్వర్ స్కీం ద్వారా ప్రజలు ఫిర్యాదులను ఎన్ని రోజుల్లో పరిష్కరించాలని పేర్కొన్నారు?**
1. 30 రోజులు 2. 45 రోజులు
3. 15 రోజులు 4. 10 రోజులు

**40. రైల్వే మెట్రో స్టేషన్లు, క్రూయిజ్‌లలో మద్యం అమ్మకాలు చేపట్టాలని ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది?**
1. ఉత్తరప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
3. కర్ణాటక 4. ఆంధ్రప్రదేశ్

**41. మాజీ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్ ఏ రాష్ట్రానికి అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు?**
1. మధ్యప్రదేశ్ 2. రాజస్థాన్
3. మిజోరాం 4. ఛత్తీస్‌ఘడ్

**42. ప్రజా ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినటువంటి గద్దర్ ఇటీవల మరణించడం జరిగింది. అయితే ఈయన అసలు పేరు?**
1. గుమ్మడి విఠల్ రావు
2. గుమ్మడి రామారావు 3. గద్దర్ రాజారావు
4. గద్దర్ సూర్యరావు

**43. ప్రతిష్టాత్మక ఆసియా క్రీడల్లో మహిళల విభాగం హర్డిల్స్‌లో జ్యోతి యర్రాజి రజిత పతకం సాధించి భారతదేశపు తొలి మహిళా అథ్లెటిక్‌గా రికార్డు సృష్టించడం జరిగింది. ఎన్ని మీటర్ల హర్డిల్స్‌లో ఈ ఘనత సాధించారు?**
1. 250 మీ. 2. 150 మీ.
3. 100 మీ 4. 300 మీ

**44. గుంటూరు జిల్లాలోని మాచర్ల మండలం కొప్పునూరు శివారులోని గుండాల వద్దనున్న వీరులవాగు సమీపంలోనే కాకతీయుల కాలం నాటి శిథిల వెంకటేశ్వర ఆలయం వద్ద శిలలపై శిలాయుగపు కాలంలో చిత్రించిన ఏ బొమ్మను కనుగొన్నారు?**
1. చేపబొమ్మ 2. దుప్పిబొమ్మ
3. తాబేలు చిత్రం 4. రేఖాచిత్రం

**45. అయోధ్యలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాలయం సముదాయంలో ప్రతిష్టించుటకు వివిధ రాష్ట్రాల నుంచీ బాలరాముని విగ్రహాలు తయారు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ఈ విగ్రహాన్ని తయారుచేశారు?**
1. నంద్యాల జిల్లా 2. సత్యసాయి జిల్లా
3. ఏలూరు జిల్లా 4. తిరుపతి జిల్లా.

**46. రుద్రం కోటలోని సింధూ నాగరికత కంటే వేల సంవత్సరాల క్రితమే ఆదిమానవులు నివసించినట్లుగా ఆధారాలు లభించడం జరిగింది. మరయితే ఈ రుద్రం కోట ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో కలదు?**
1. నెల్లూరు 2. ఏలూరు
3. తూర్పు గోదావరి 4. గుంటూరు.

**47. ప్రార్థనా స్థలాల వద్ద లింగ వివక్ష చూపరాదని, దేవుని ముందు స్త్రీ పురుషులు అందరూ సమాన మేనని, మసీదులోకి మహిళలను అనుమతించాలని ఇటీవల ఏ రాష్ట్ర హైకోర్టు తెలిపింది?**
1. తెలంగాణా 2. కేరళ
3. ఉత్తరప్రదేశ్ 4. ఢిల్లీ

**48. బయో ఏషియా 2024 సదస్సును హైదరాబాద్‌లో ఎప్పుడు నిర్వహించనున్నారు?**
1. ఫిబ్రవరి 24-26
2. ఫిబ్రవరి 26-28 3. జనవరి 26-28
4. జనవరి 24-26

**49. అంతర్జాతీయ యోగా కేంద్రాన్ని తెలంగాణా రాష్ట్రంలో ఏ జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు?**
1. వరంగల్ 2. సిద్దిపేట
3. నల్గొండ 4. రంగారెడ్డి

**50. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?**
1. వై.ఎస్.ఆర్. జిల్లా మైదుకూరు మండలం పిచ్చిరెడ్డి పల్లె సమీపంలో 9వ శతాబ్దం నాటి వీరగల్లు లభించింది.
2. ఈ శాసనంలో యువకునితో పాటు ఒక కుక్క కూడా ఉంది.
3. గోసంరక్షణలో పులి దాడిలో మరణించిన యువకునికి సంస్మరణగా దీనిని ఏర్పాటు చేసారని భావిస్తున్నారు.
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి.

**51. కృష్ణానది కుడివైపు ఉపనదులలో సరికానిది ఏది?**
ఎ. తుంగభద్ర, ఘటప్రభ
బి. దూద్‌గంగ, పంచగంగ, కోయన, మొన్న
సి. భీమ, మున్నేరు, హాలియా
డి. దిండి, మూసి, పెద్దవాగు, పాలేరు
1. ఎ,సి సరికాదు 2. ఎ,బి సరికాదు
3. సి,డి సరికాదు 4. ఎ,బి,సి,డి సరికాదు

**52. కృష్ణానది ఉపనదులలో ఎడమవైపు ఉపనదులు సంబంధించి సరైనవి?**
ఎ. దిండి, పాలేరు బి. కోయన, మొన్న
సి. హాలియా, మున్నేరు
డి. దూద్‌గంగ, పంచ్‌గంగ
1. ఎ,డి సరైనవి 2. ఎ,సి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి 4.ఎ,బి,సి సరైనవి.

**53. తుంగభద్ర నదికి సంబంధించి సరైన వాక్యం?**
ఎ. వరాహ పర్వతాలలో గంగామూలలో పుడుతుంది.
బి. కర్నూలు జిల్లా సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది.
సి. దీనికి హాలియా ఉపనది
డి. తుంగభద్ర నది ఒడ్డున యాగంటి దేవస్థానం కలదు.
1. ఎ,బి సరైనవి 2. ఎ సరైనది
3. బి సరైనది 4. ఎ,బి,సి సరైనవి

**54. రాఘవేంద్రస్వామి దేవాలయం కర్నూలు జిల్లాలో కలదు. కృష్ణా ఉపనదులలో అతిపెద్ద ఉపనది తుంగభద్ర నది, తుంగభద్ర నది ఉపనదులలో సరికానిది?**
ఎ. హంద్రి బి. హగరి
సి. మున్నేరు డి. వరదా
1. ఎ,బి సరికావు 2. ఎ,బి,సి సరికావు
3. ఎ,బి,డి సరికావు 4. సి సరికాదు

**55. పెన్నానదికి సంబంధించి సరికాని వాక్యం?**
ఎ. నందిదుర్గ కొండల్లో పుడుతుంది
బి. అనంతపురం జిల్లాలో ప్రవేశం
సి. వేలూరు గ్రామం వద్ద రాష్ట్రంలోకి ప్రవేశం
డి. అనంతపురం, సత్యసాయి, కడప, నెల్లూరు జిల్లాల్లో ప్రవహిస్తుంది.
1. ఎ,బి సరికావు 2. బి,సి సరికావు
3. ఎ,బి,సి,డి సరికావు 4. ఎ,బి,సి సరికావు.

**56. పెన్నానది నెల్లూరుజిల్లా ఊటుకూరు వద్ద బంగాళా ఖాతంలో కలుస్తుంది. ఈ నదికి పినాకిని లేదా పెన్నేరు లేదా రాయలసీమ జీవనాడి అని కూడా పిలుస్తారు. పెన్నానది ఏ సమీపంలోని గండికోట వద్ద పెన్నా నది అతిపెద్ద గార్జ్‌ని ఏర్పరుస్తుంది?**
1. జమ్మలమడుగు 2. ఇదుపులపాయ
3. పులివెందుల 4. కమలపురం

**57. పెన్నానది ఉపనదులు పాపాగ్ని, చిత్రావతి, సగిలేరు, కుందేరు, చెయ్యేరు, జయమంగళ ఈ నది ఒడ్డున ఉన్న పుణ్యక్షేత్రాలు సంబంధించి సరికానివి?**
ఎ. రంగనాయకుల స్వామి దేవస్థానం
బి. జొన్నవాడ కామాక్షమ్మ
సి. గండిక్షేత్రం డి. అతిరాల పుణ్యక్షేత్రం
1. ఎ,బి సరికావు 2. సి,డి సరికావు
3. ఎ,బి,సి,డి సరికావు 4. ఎ,బి,సి సరికావు

**58. పాపాఘ్ని నదికి సంబంధించి సరైన వాక్యం?**
ఎ. చిక్‌బల్లాపూర్ జిల్లాలోని సిద్దమట్ట గ్రామం వద్ద జన్మించును.
బి. అన్నమయ్య జిల్లాలో ప్రవేశించును.
సి. కమలాపురం వద్ద పెన్నానదిలో కలుస్తుంది.
డి. గాలివీడు మండలం వెలిగల్లు గ్రామం వద్ద పెద్ద తరహా నీటి పారుదల ప్రాజెక్టు కలదు.
1. ఎ,బి సరైనవి 2. ఎ,బి,సి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి 4. ఎ,డి సరైనవి.

**59. పాపాఘ్ని కడప జిల్లాలో గాలివీడు మండలం వెలిగల్లు గ్రామం వద్ద నీటి పారుదల ప్రాజెక్టు కలదు. ఈ నదిపై ప్రఖ్యాతి గాంచిన గండిక్షేత్రం వెలసి ఉంది. ఇక్కడ పాపాఘ్ని నది ఏ కొండలను చీలుస్తున్నందున కొండలకు గండి కొట్టింది?**
1. పాలకొండలు 2. ఏనుగుమల్లమ్మ కొండలు
3. వెలికొండలు 4. శేషాచల కొండలు.

**60. సగిలేరు నది ప్రకాశం జిల్లా నల్లమల కొండలలో కంబం వద్ద పుట్టి గిద్దలూరు గుండా ప్రవహిస్తూ ఎక్కడ పెన్నానదిలో కలుస్తుంది?**
1. బద్వేల్ 2. పులివెందుల
3. ఇదుపులపాయ 4. జమ్మలమడుగు

**61. జయమంగళ నదికి సంబంధించి సరైన వాక్యం?**
1. కర్ణాటకలో జన్మించుతుంది.
2. పరిగి మండలంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశిస్తుంది.
3. సంగమేశ్వరం వద్ద పెన్నా నదిలో కలుస్తుంది.
4. పైవన్నీ

**62. నాగావళి నదికి సంబంధించి సరికాని వాక్యం?**
ఎ. ఒరిస్సా రాయగఢ్ కొండలలో జన్మించును.
బి. అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ప్రవేశిస్తుంది.
సి. శ్రీకాకుళంలోని కళింగ పట్నం వద్ద బంగాళా ఖాతంలో కలుస్తుంది.
డి. నాగావళికి జంఝావతి, బట్టిగడ్డ ఉపనదులు.
1. ఎ,డి సరికావు 2. బి,సి సరికావు
3. ఎ,బి,సి,డి సరికావు 4. ఎ,బి,సి సరికావు

**64. నంద్యాల నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1. సగిలేరు 2. పాపాఘ్ని
3. జయమంగళ 4. కుందేరు

**65. నాగావళి నది ఒడిశాలో దీని పొడవు 96 కి.మీ. మరియు ఆంధ్రాలో దీని పొడవు ఎన్ని కి.మీ. ప్రవహిస్తుంది?**
1. 111 కి.మీ. 2. 112 కి.మీ.
3. 113 కి.మీ. 4. 110 కి.మీ.

**66. వంశధార నదికి సంబంధించి సరికాని వాక్యం?**
ఎ. ఒరిస్సాలోని జయపూర్ కొండలలో జన్మించింది.
బి. పార్వతీపురం మాన్యం జిల్లాలో కొత్తపట్నం వద్ద ఆంధ్రాలోకి ప్రవేశిస్తుంది.
సి. శ్రీకాకుళం జిల్లాలోని మెపసు బందరు వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.
డి. ఇది పశ్చిమ కనుమలలో పుట్టి బంగాళాఖాతంలో కలిసే పెద్ద నది.
1. ఎ,బి,సి సరికావు 2. బి,సి,డి సరికావు
3. సి,డి సరికావు 4. ఎ,బి,సి,డి సరికావు.

**67. వంశధార పొడవు ఆంధ్రప్రదేశ్‌లో 130 కి.మీ. వంశధార నది ఒడిశాలో ఎన్ని కి.మీ.లలో ప్రవేశిస్తుంది?**
1. 96 2. 97 3. 95 4. 98

**68. తుంగభద్రానదికి అతిపెద్ద ఉపనది?**
1. తమ్మిలేరు 2. పాలార్ నది
3. అరనియర్ 4. హగరి

**69. గోస్తని నది సంబంధించి సరైన వాక్యం?**
ఎ. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జింజిగడ కొండలలో జన్మించును.
బి. బొర్రా గుహలలో జన్మించును.
సి. విజయనగరం విశాఖ జిల్లాల గుండా ప్రవహిస్తుంది.
డి. మచిలీపట్నం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.
1. బి,సి సరైనవి. 2. ఎ,సి సరైనవి
3. ఎ,బి,సి సరైనవి 4. ఎ,బి,సి,డి సరైనవి.

**70. గోస్తని నది పై విజయనగరం జిల్లాలో తాటిపూడి రిజర్వాయర్ ప్రాజెక్టును నిర్మించడమైనది. ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం?**
ఎ. విజయనగరం జిల్లాలో 15,000 ఎకరాలకు నీరు అందించడం.
బి. విశాఖ నగరానికి త్రాగునీటిని అందించడం
సి. అల్లూరి సీతారామరాజు జిల్లాకు సాగునీరు మరియు త్రాగునీరు అందించడం.
డి. గంగపట్నం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.
1. ఎ & బి సరైనవి2. ఎ & సి సరైనవి 3 .
ఎ,బి,సి,డి సరైనవి. 4. ఎ,బి,సి సరైనవి.

**71. గుండ్లకమ్మ నదికి సంబంధించి సరికాని వాక్యం?**
ఎ. కర్నూలు జిల్లాలో ఆత్మకూరులో జన్మించును.
బి. ఇది ఎర్రమల కొండలలో జన్మించును.
సి. నంద్యాల, ప్రకాశం, గుంటూరు జిల్లాల గుండా ప్రవహిస్తుంది.
డి. మల్లియంపూడి ప్రాజెక్టు కలదు.
1. ఎ,బి,సి,డి సరికావు 2. ఎ,బి సరికావు
3. ఎ,బి,సి సరికావు 4. ఎ,డి సరికావు

**72. గుండ్లకమ్మ నదిపై పుల్లల చెరువు గ్రామం సమీపాన ఏ జలపాతం కలదు?**
1. ఎత్తిపోతల 2. అరకు జలపాతం
3. దుడుమ జలపాతం
4. నెమల జలపాతం

**73. రామవాగు, రాళ్ళవాగు, పొగళ్ళవాగు, దువ్వలేరు, చిలకలేరు, ఈ ఉపనదులు ఏ నదివి?**
1. స్వర్ణముఖి 2. వేలావరి
3. చిత్రావతి 4. గుండ్లకమ్మ

**74. పుట్టపర్తి సాయిబాబా వారి ప్రశాంతి నిలయం ఏ నది ఒడ్డున కలదు?**
1. చెయ్యేరు 2. చిత్రావతి
3. మాచ్‌ఖండ్ 4. బహుదానది

# APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ ప్రశ్నలు

**75.** స్వరబహుదానది అని చెయ్యేరును పిలుస్తారు. ఈ నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అత్తిరాల మరియు అన్నమయ్య జిల్లాలోని ఏ ప్రాంతం వద్ద అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించబడి ఉంది?
1. వదినగడ్డ  2. బాదిన గడ్డ
3. బట్టిగడ్డ  4. ఒంటిమిట్ట

**76.** బహుదానది ఒరిస్సాలోని గజపతి జిల్లాలో గల ఏ కొండలలో పుట్టి శ్రీకాకుళం జిల్లాలో ప్రవేశించి బంగాళాఖాతంలో కలుస్తుంది?
1. రామగిరి కొండలు  2. నల్లమల కొండలు
3. ఎర్రమల కొండలు  4. అనంతగిరి కొండలు

**77.** కృష్ణా జిల్లాలో ఒక చిన్న నది
1. బహుదానది  2. తాండవతి
3. బుడమేరు  4. మున్నేరు.

**78.** మున్నేరు వరంగల్ జిల్లాలోని పాకాల సరస్సు వద్ద పుట్టి ఖమ్మం, నల్గొండ, ఎన్.టి.ఆర్. జిల్లా గుండా ప్రవహించి పులిచింతలకు 20కి.మీ. దిగువన కృష్ణానదిలో కలుస్తుంది. దీని ఉపనదులు ఏవి?
ఎ. అకేరు  బి. నైరా
సి. వైరా  డి. కైరా
1. ఎ,బి సరైనవి  2. ఎ,బి,సి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి  4. డి సరైనది.

**79.** ఉత్తరకోస్తాలో ప్రవహించే నదులలో సరైనది ఏది?
ఎ. బహుదానది  బి. తాండవనది
సి. గోస్తనినది  డి. మాచ్‌ఖండ్
1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,బి,డి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి  4. ఎ, సి సరైనవి.

**80.** పోలార్ నది ఈ క్రింది ఏ రాష్ట్రాలలో ప్రవహిస్తుంది?
ఎ. ఆంధ్రప్రదేశ్  బి. కర్ణాటక
సి. తమిళనాడు  డి. తెలంగాణ
1. ఎ,బి సరైనవి  2. బి,సి సరైనవి
3. ఎ,బి,సి సరైనవి  4. డి సరైనది.

**81.** పొన్నియార్ నది ఏ రాష్ట్రాలలో ప్రవహిస్తుంది?
ఎ. తమిళనాడు  బి. కర్ణాటక
సి. ఆంధ్రప్రదేశ్  డి. తెలంగాణ
1. ఎ,బి సరైనవి  2. ఎ,సి సరైనవి
3. ఎ,బి,సి సరైనవి  4. డి సరైనది

**82.** ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించే నదులు మొత్తం 40 కలవు. వీటలో అంతర్‌రాష్ట్ర నదులు ఎన్ని ఉన్నాయి?
1. 20  2. 15  3. 25  4. 23

**83.** రాష్ట్రంలో ప్రవహించే 40 నదులలో అంతరాష్ట్ర నదులకు సంబంధించి జతపరుచుము.
ఎ. నాగావళి నది  1. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా
బి. గోదావరి  2. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్
సి. అరనియర్ నది  3. ఆంధ్రప్రదేశ్ & తమిళనాడు
డి. ఎర్రకాలువ  4. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-4,బి-3,సి-2,డి-1
3. ఎ-3, బి-2,సి-1,డి-4
4. ఎ-4,బి-1,సి-3,డి-2

**84.** రాష్ట్రంలోనిముఖ్యమైన జలపాతాలను జతపరుచుము
ఎ. పెంచలకోన జలపాతం  1. నెల్లూరు జిల్లా రాపూరు మండలం
బి. అరకు జలపాతం  2. అల్లూరి సీతారామరాజు
సి. ఎత్తిపోతల జలపాతం  3. పల్నాడు జిల్లా
డి. డుడుమ జలపాతం  4. మాచ్‌కండ్
1. ఎ-4,బి-3,సి-2,డి-1
2. ఎ-4,బి-1,సి-3,డి-2
3. ఎ-1, బి-2,సి-3,డి-4
4. ఎ-3,బి-2,సి-4,డి-1

**85.** కర్ణాటక రాష్ట్రంలో జన్మించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ప్రవేశించి తన నీటిని బంగాళాఖాతంలో కలిపే నదులకు సంబంధించి సరైన వాక్యం
ఎ. చిత్రావతి  బి. పెన్నా
సి. పాపాఘ్ని  డి. తుంగభద్రనది
1. ఎ,బి సరైనవి  2. ఎ,బి,సి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి  4. ఎ సరైనది

**86.** మహారాష్ట్రలో జన్మించే నదులలో సరైనది
1. కృష్ణానది  2. గోదావరి
3. మంజీరా  4. పైవన్నీ

**87.** ఆంధ్రప్రదేశ్ శీతోష్ణస్థితికి సంబంధించి సరైన వాక్యం
ఎ. రాయలసీమ ప్రాంతంలో ఖండాంతర్గత శీతోష్ణస్థితి కలదు.
బి. పశ్చిమ ప్రాంతంలో అర్ధ శుష్క శీతోష్ణస్థితి
సి. తూర్పు ప్రాంతంలో అర్ధ శీతోష్ణస్థితి
డి. నైరుతీ ఋతుపవన కాలంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అధిక వర్షపాతం
1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,బి,సి,డి సరైనవి
3. ఎ సరైనది  4. డి సరైనది.

**88.** ఆంధ్రప్రదేశ్ శీతోష్ణస్థితి ఉష్ణమండల ఋతుపవన రకానికి చెందినది. వార్షిక సగటు వర్షపాత పరిమాణం 966 మి.మీ. అత్యధిక ఉష్ణోగ్రతలు మే, అతి తక్కువ ఉష్ణోగ్రతలు డిసెంబరు, అత్యధిక వర్షపాతం జులై, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతం పల్నాడు జిల్లాలోని రెంటచింతల, మరియు రాష్ట్రంలో నైరుతి ఋతుపవనాల వలన సంభవించే వర్షపాతం ఎంత వంతు?
1. 2/4  2. 2/3  3. 2/2  4. 2/5

**89.** ఆంధ్రప్రదేశ్ నదీ వ్యవస్థలో నదులు వాటి పొడవుల ఆధారంగా జతపరుచుము.
ఎ. గోదావరి  1. 485 కి.మీ.
బి. కృష్ణానది  2. 206 కి.మీ.
సి. వంశధార  3. 226 కి.మీ.
డి. నాగావళి  4. 212 కి.మీ.
1. ఎ-4,బి-1,సి-3,డి-2
2. ఎ-1,బి-2,సి-3,డి-4
3. ఎ-4,బి-3,సి-2,డి-1
4. ఎ-4,బి-1,సి-2,డి-3

**90.** ఆంధ్రాలో ప్రవహిస్తున్న నదులు వాటి జన్మస్థానాలను జతపరచండి.
ఎ. తుంగభద్రానది  1. సిడ్లమట్ట
బి. పాపాఘ్ని  2. గంగామాల
సి. సగిలేరు  3. కంబం
డి. నాగావళి  4. రాయగడ్
1. ఎ-2, బి-1, సి-3, డి-4
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-4, బి-3, సి-1, డి-2
4. ఎ-1, బి-3, సి-4, డి-2

**91.** ఈ క్రింది వాటిని జతపరుచుము.
ఎ. గోదావరి నది  1. పోలవరం వద్ద మైదానంలోకి ప్రవేశిస్తుంది.
బి. సగిలేరు  2. గిద్దలూరు గుండా ప్రవహిస్తుంది.
సి. కృష్ణానది  3. ఆంధ్రాలో అతి పొడవైన నది
డి. గౌతమి  4.యానంవద్ద బంగాళాఖాతం లో కలుస్తుంది.
1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-3, బి-1, సి-2,డి-4
4. ఎ-3, బి-4, సి-2, డి-1

**92.** బొర్రా గుహలలో జన్మించే నది ఏది?
1. చంపావతి  2. తాండవనది
3. బహుదానది  4. గోస్తని నది

**93.** ఆంధ్రప్రదేశ్ నేలలకు సంబంధించి సరైన వాక్యం
ఎ. గ్రానైట్ శిలల శైథిల్యం కారణంగా ఏర్పడే నేలలు - ఎర్ర నేలలు (65%)
బి. బసాల్ట్ శిలల శైథిల్యం వలన ఏర్పడే నేలలు - నల్లరేగడి (25%)
సి. లేటరైట్ నేలలు 3% ఇందులో అధికం - నైట్రోజన్ కలదు.
డి. ఒండ్రు నేలలులో అధికంగా నైట్రోజన్ - పొటాషియం కలవు.
1. ఎ,బి సరైనవి  2. ఎ,బి,సి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి  4. డి సరైనది.

**94.** తేలికగా ఉండి, నీటిని గ్రహించే శక్తి కలిగి ఉండి తక్కువ సారవంతం అయి ఉండే మృత్తిక
1. నల్లరేగడి మృత్తికలు  2. ఒండ్రు నేలలు
3. ఎర్ర నేలలు  4. లేటరైట్ నేలలు

**95.** శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి సరైన వాక్యం
ఎ. రాష్ట్రంలో అత్యధిక షెడ్యూల్ తెగల జనాభా గల జిల్లా (82.67%)
బి. అత్యల్ప జనసాంద్రత గల జిల్లా
సి. బాక్సైట్ నిల్వలు అత్యధికం
డి. జిందగడ శిఖరం (1690మీ) 2వ ఎత్తైన శిఖరం ఆరోమా / సీతమ్మకొండ (1680మి.మీ.) 3వ ఎత్తైన శిఖరం గాలి కొండ శిఖరాలు జిల్లాలోనే ఉన్నాయి
1. ఎ,బి,సి,డి సరైనవి  2. ఎ,బి సరైనవి
3. ఎ,సి సరైనవి  4. ఎ,డి సరైనవి

**96.** అరకు లోయలోని కొండ తెగలు చేసే నృత్యం
1. భరతనాట్యం  2. కూచిపూడి
3. ధింసా నృత్యం  4. హంస నృత్యం

**97.** అల్లూరి సీతారామరాజు జిల్లాను తూర్పుగోదావరి జిల్లా, విశాఖపట్నం జిల్లాల గిరిజన ప్రాంతాలను కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లాగా చేసారు. ఈ జిల్లా కేంద్రం
1. పాడేరు  2. అరకు
3. చింతపల్లి  4. రంపచోడవరం

**98.** అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి ఈ క్రింది వాక్యాలను జతపరుచుము
ఎ. అల్లూరి సీతారామరాజు సమాధి  1. రాజేంద్రపాలెం
బి. మత్స్య గుండం  2. పాడేవరు దగ్గర గల లోయ
సి. అరకు వ్యాలీ  3. కాఫీ తోటలకు ప్రసిద్ధి
డి. అనంతగిరి కొండ  4. గోస్తని నది జన్మిస్తుంది.
1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-3, బి-4, సి-2, డి-1
4. ఎ-3, బి-1, సి-2, డి-4

**99.** అనంతపురం జిల్లాకు సంబంధించి సరైన వాక్యం
ఎ. వజ్రాలు నిల్వలుకు ప్రసిద్ధి
బి. వేరుశనగ ఉత్పత్తిలో ప్రథమస్థానం
సి.రాగి సంకటి, జొన్నరొట్టె ఎక్కువగా తీసుకుంటారు
డి. కొనకండ్ల, రాయదుర్గం, తాడిపత్రి దర్శనీయ ప్రదేశాలు.
1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,బి,సి,డి సరైనవి
3. ఎ,సి సరైనవి  4. ఎ,డి సరైనవి.

100. అన్నమయ్య జిల్లాకు సంబంధించి సరైన వాక్యం
ఎ. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో విలువైన ఎర్రచందనం వృక్షాలు గల జిల్లా.
బి. రాష్ట్రంలో బైరైటీస్ ఖనిజానికి ప్రసిద్ధి
సి. కుష్టు వ్యాధి చికిత్స కేంద్రం గల జిల్లా
డి. రెవెన్యూ డివిజన్‌లు రాజంపేట, రాయచోటి, మదనపల్లె
1. ఎ,బి సరైనవి  2. ఎ,బి,సి,డి సరైనవి
3. ఎ,బి,సి సరైనవి  4. ఎ,డి సరైనవి.

**101.** అన్నమయ్య జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టులు సంబంధించి సరైన వాక్యం
ఎ. పింఛా ప్రాజెక్టు  బి. బాహుదా ప్రాజెక్టు
సి. పెద్దేరు ప్రాజెక్టు
డి. వెలిగల్లు ప్రాజెక్టు, చిన్నేరు ప్రాజెక్టు, అన్నమయ్య ప్రాజెక్టు
1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,బి,సి,డి సరైనవి
3. ఎ,సి సరైనవి  4. ఎ,బి,డి సరైనవి.

102. అన్నమయ్య జిల్లాలో దర్శనీయ ప్రదేశాలు సంబంధించి సరైన వాక్యం
ఎ. అన్నమాచార్య కళా మందిరం, తాళ్ళపాక
బి. పరశురామ ఆలయం - అత్తిరాల రాజంపేట పట్టణం దగ్గర గల ఆలయం
సి. రిషి వ్యాలీ పాఠశాల
డి. థియసోఫికల్ కళాశాల
1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,బి,సి,డి సరైనవి
3. ఎ,సి సరైనవి  4. ఎ,డి సరైనవి.

**103.** చిన్నేరు ప్రాజెక్టు, మిట్టసానిపల్లె ప్రాజెక్టు, అన్నమయ్య ప్రాజెక్టు ఏ జిల్లాలో కలవు?
1. తిరుపతి  2. అన్నమయ్య
3. చిత్తూరు  4. కడప

**104.** చిత్తూరు జిల్లా పర్యాటక ప్రదేశాలు సంబంధించి సరైన వాక్యం
ఎ. పుంగనూరు కోట  బి. అర్ధగిరి కొండ
సి. కౌండిన్య వన్యప్రాణి సంరక్షణ కేంద్రం
డి. రైగల్ జలపాతం
1. ఎ,బి సరైనవి  2. ఎ,బి,డి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి  4. ఎ,డి సరైనవి.

**105.** చిత్తూరు జిల్లాకు చెంది సాహితకారులకు సంబంధించి సరైన వాక్యం
ఎ. కట్టమంచి రామలింగారెడ్డి
బి. శంకరంబాడి సుందరాచార్య
సి. తరిగొండ వెంగమాంబ
డి. నల్లంపాటి వెంకటసుబ్బయ్య
1. ఎ,బి,సి,డి సరైనవి  2. ఎ,బి సరైనవి
3. ఎ,బి,సి,డి సరైనవి  4. ఎ,డి సరైనవి.

**106.** తూర్పు గోదావరి జిల్లా సంబంధించి సరైన వాక్యం
ఎ. కాటన్ ప్రదర్శనశాల- ధవళేశ్వరం
బి. పూలతోటలు - కడియం
సి. ధవళేశ్వరం అనకట్ట
డి. కందుకూరి వీరేశలింగం పంతులు
1. ఎ,బి,సి,డి సరైనవి  2. ఎ,బి సరైనవి
3. ఎ సరైనది  4. బి సరైనది

**107.** దేశంలోనే ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయబడ్డ మొట్టమొదటి సహజ వాయు ఆధారిత ధర్మల్ విద్యుత్ కేంద్రాన్ని 1990లో నిడదవోలు మండలంలోని విజ్జేశ్వరంలో ఏర్పాటు చేసారు. ఇది ఏ జిల్లాలో కలదు.
1. పశ్చిమగోదావరి  2. తూర్పుగోదావరి
3. కృష్ణ  4. కాకినాడ

**108.** రాష్ట్రంలో మొదటి నూలు మిల్లు పందల పాకలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేయడమైనది.
1. 1916  2. 1917
3. 1918  4. 1915

**109.** గుంటుపల్లి, ద్వారకాతిరుమల, పాపికొండలు, కొల్లేరు ఏ జిల్లాలో కలదు?
1. కృష్ణా  2. తూర్పు గోదావరి
3. పశ్చిమగోదావరి  4. ఏలూరు జిల్లా

**110.** ఏలూరు జిల్లాలో ప్రముఖ నాయకుడు
1. భోగరాజు పట్టాభిసీతారామయ్య
2. కొండవెంకటప్పయ్య
3. ప్రకాశం  4. కందుకూరి వీరేశలింగం

**111.** గుంటూరు జిల్లా గురించి సరైన అంశం
1. పొగాకు బోర్డు కలదు
బి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
సి. ఉప్పల్‌పాడు వద్ద అభయారణ్యం
డి. పసుపు పరిశోధన కలదు.
1. ఎ,బి సరైనవి  2. ఎ,సి సరైనవి
3. ఎ,బి,సి సరైనవి  4. ఎ,బి,సి,డి సరైనవి.

**112.** గౌతమి వశిష్ట శాఖల మధ్య గల ఎత్తైన విశాల మైన సారవంతమైన మైదానాలు కోనసీమ అని పిలుస్తారు. దీనిని ఏమని పిలుస్తారు.
1. ఆంధ్రా హాలివుడ్  2. చక్కెర గిన్నె
3. నెలవంక  4. వరిగిన్నె

**113.** పశ్చిమచాళుక్యుల పాలనాకాలంలో తుంగ భద్రా నదీ ఒడ్డున అలంపూర్ దేవాలయం ఉంది. ఈ అలంపూరే కందెనవోలుగా తరువాత కర్నూలుగా పేరు మార్చారు. కర్నూలు నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1. కృష్ణా  2. గోదావరి
3. తుంగభద్ర  4. పాపాఘ్ని

**114.** కర్నూలు జిల్లా ప్రత్యేకతలకు సంబంధించి సరికాని అంశం
ఎ. రాయలసీమ పేపర్ మిల్
బి. ఎర్రగుడి శిలాశాసనం
సి. ఓర్వకల్లు వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం ఏర్పాటు
డి. గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు.
1. ఎ,బి,సి సరికావు  2. ఎ,బి సరికావు
3. డి సరికాదు  4. ఎ,సి సరికావు

# APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ ప్రశ్నలు

115. కర్నూలు జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టు సంబంధించి సరైన అంశం
   1. గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం
   2. కె.సి. కాలువ (306 కి.మీ.)
   3. సుంకేసుల ఆనకట్ట  4. పైవన్నీ

116. కర్నూలు జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు సంబంధించి సరికాని అంశం
   1. మంత్రాలయం  2. కొండారెడ్డి బురుజు
   3. ఓర్వకల్లు  4. యాగంటి పుణ్యక్షేత్రం

117. కొండారెడ్డి బురుజు విజయనగర రాజు అయిన అచ్చుత దేవరాయలచే నిర్మంచబడినది. ఇది కర్నూలు కోటలో ఒక భాగం. దీనిని జైలుగా ఉపయోగించారు. విప్లవకారుడు కొండారెడ్డి ఈ జైలులో అమరుడయ్యాడు. అప్పటినుండి ఈ ప్రాంతాన్ని కొండారెడ్డి బురుజు అని పిలుస్తారు. దీనికి ఏ సంవత్సరంలో నిర్మాణాలు ప్రారంభించారు?
   1. 1528-1543  2. 1527-1542
   3. 1529-1542  4. 1526-1541

118. అమెరికాలోని గ్రాండ్ కాన్యాన్ ఆఫ్ కొలరా డోను పోలిన అతి పెద్ద ఆగాధదరి ఎక్కడ కలదు?
   1. ఓర్వకల్లు  2. బెలూన్ గుహలు
   3. బొర్రా గుహలు  4. పాండ్యం

119. మంత్రాలయం కర్నూలు నగరానికి 90 కి.మీ. దూరంలో తుంగభద్రానది ఒడ్డున శ్రీ రాఘవేంద్ర స్వామివారి బృందావని నెలకొని ఉంది. ఇక్కడ స్వామివారు సజీవ సమాధి అయ్యారు. ఈ ఆలయానికి దాదాపుగా ఎన్ని సంవత్సరాల చరిత్ర కలదు?
   1. 200  2. 250  3. 290  4. 300

120. 1960లో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్య (దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి), కోట్ల విజయభాస్కరరెడ్డి ఏ జిల్లాకు చెందిన ప్రముఖ వ్యక్తులు
   1. నంద్యాల  2. కడప
   3. కర్నూలు  4. ప్రకాశం

121. నంద్యాల జిల్లా ప్రత్యేకతలలో సరికాని అంశం
   1. యాగంటి పుణ్యక్షేత్రం
   2. గ్రేట్ ఇండియన్ బస్టర్
   3. శ్రీశైలం జింకల అభయారణ్యం గల జిల్లా
   4. పాండ్యం సిమెంట్

122. నంద్యాల జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులుకు సంబంధించి సరైన అంశం
   ఎ. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం
   బి. శ్రీశైలం ప్రాజెక్టు
   సి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు  డి. పులిచింతల
   1. ఎ,బి సరైనవి  2. బి,సి సరైనవి
   3. సి,డి సరైనవి  4. ఎ,బి,సి సరైనవి.

123. నంద్యాలలో పర్యాటక ప్రదేశాలు సంబంధించి సరైన అంశం
   1. శ్రీశైలం  2. మహానంది
   3. యాగంటి అహోబిలం
   4. బెలూంగుహలు, బనగానపల్లి.
   1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,డి సరైనవి
   3. ఎ,బి,సి,డి సరైనవి  4. ఎ,బి సరైనవి.

124. 1982లో ప్రముఖ గృహాల పరిశోధకుడు గెబనెర్ నాయకత్వంలోని యూరోపియన్ బృందం కనుగొన్నది. భారత ఉపఖండంలో అతిపెద్ద గుహలు మేఘాలయ తరువాత బెలూం గుహలు. తరువాత స్థానంలో ఏ గుహలు కలవు?
   1. బొర్రా గుహలు  2. అజంతా గుహలు
   3. మొగల్‌రాజపురం గుహలు
   4. ఉండవల్లి గుహలు.

125 ఆంధ్రప్రదేశ్‌లోని గుహలను వాటి స్థానాలు ప్రకారం అమర్చండి.
   ఎ. ఉండవల్లి గుహలు  1. ఎన్.టి.ఆర్.జిల్లా
   బి. మొగల్‌రాజుపురం  2. ప్రకాశం
   సి. భైరవకొండ గృహలు  3. అల్లూరి సీతారామరాజు
   డి. బొర్రా గృహలు  4. గుంటూరు.
   1. ఎ-4,బి-1,సి-2,డి-3
   2. ఎ-4,బి-2,సి-3,డి-1
   3. ఎ-4,బి-3,సి-2,డి-1
   4. ఎ-1,బి-2,సి-4,డి-3

126. ఎన్.టి.ఆర్. జిల్లాలో పర్యాటక ప్రదేశాలు సంబంధించి సరైన వాక్యం
   ఎ. గాంధీహిల్  బి. జగ్గయ్యపేట బౌద్ధస్థూపం
   సి. కొండపల్లి గృహాలు  డి. భవానీ ద్వీపం
   1. ఎ-4,బి-1,సి-2,డి-3
   2. ఎ-4,బి-2,సి-3,డి-1
   3. ఎ-4,బి-3,సి-2,డి-1
   4. ఎ-1,బి-2,సి-4,డి-3

127. ఎన్.టి.ఆర్. జిల్లాకు సంబంధించి ప్రత్యేకతలకు సంబంధించి సరైన వాక్యం
   ఎ. ఇబ్రహీం పట్నం థర్మల్ పవర్ స్టేషన్ కలదు.
   బి. కొండపల్లి కొయ్య బొమ్మలకు ప్రసిద్ధి
   సి. దేశంలోనే 2వ అతిపెద్ద రైల్వే జంక్షన్ విజయవాడ
   డి. రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ విజయవాడ సమీపంలోని గుంటుపల్లి వద్ద కలదు.
   1. ఎ,బి,సి సరైనవి  2. ఎ,బి,సి,డి సరైనవి.
   3. ఎ,బి సరైనవి  4. ఎ,సి,డి సరైనవి

128. నందిగామలో 1881 జనవరి 22న జన్మించిన ప్రముఖ న్యాయవాది ఆంధ్రశాసనసభకు ప్రథమ స్పీకర్‌గా వ్యవహరించారు. పద్మభూషన్ అవార్డు గ్రహీత ఏ జిల్లాకు చెందినవారు?
   1. ఎన్.టి.ఆర్. జిల్లా  2. పల్నాడు
   3. కాకినాడ జిల్లా  4. కడప

129. ఒకడు 3 సం॥ల క్రితం రూ.8000లు 5% చక్రవడ్డీ చొప్పున అప్పు తెచ్చి మొదట సంవత్సరాంతమున రూ.1600 తీర్చాడు. ఇప్పుడతని బాకీ ఎంత?
   1) రూ.7497  2) రూ.8497
   3) రూ.9497  4) రూ.6497

130. ఒక వ్యక్తి తన స్నేహితుని వద్ద సంవత్సరానికి 15% వడ్డీతో 3,000రూ॥ అప్పు చేశాడు. 3సంవత్సరాల తర్వాత ఆ బాకీ చెల్లించాడు. అసలు, వడ్డీ కలిపి ఎంత చెల్లించాడు?
   1) 4350రూ॥  2) 4530రూ॥
   3) 5350రూ॥  4) 4450రూ॥

131. సచిన్ తూర్పు వైపునకు 75 మీ, నడచి, ఎడమ వైపునకు తిరిగి 25 మీ, నడచెను. మరలా ఎడమ వైపునకు తిరిగి 40మీ. నడచెను. మరలా ఎడమవైపునకు తిరిగి 25మీ. నడచెను. బయలుదేరిన స్థానం నుండి అతను ఇపుడు ఎంత దూరంలో వున్నాడు ?
   1) 140 మీ.  2) 50 మీ.
   3) 115 మీ.  4) 35 మీ.

సూచనలు : ఈ క్రింది ప్రశ్నలలో (ఎ) మరియు (బి)లు రెండు ప్రవచనములు వాటిని అనుసరించి 1,2,3 మరియు 4 సారాంశములు ఇవ్వబడినవి. ఈ ప్రవచనములు అన్ని సాధారణ అంశాలు. ఇవి సత్యము అనుకొని ఇవ్వబడిన సారాంశములలో సరైన దానిని గుర్తించండి.

132. ప్రవచనములు :
   ఎ. కలములు అన్నియు పుస్తకాలు.
   బి. పుస్తకములన్నియు మేజా బల్లలు.

సారాంశములు :
   1. కలములు అన్నియు మేజా బల్లలు
   2. మేజాబల్లలు అన్నియు కలములు
   3. పుస్తకములు అన్నియు కలములు.
   4. కొన్నిమేజా బల్లలు మాత్రమే పుస్తకాలు.
   1. 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
   2. 1 మరియు 4 మాత్రమే అనుసరిస్తాయి.
   3. 1 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
   4. అన్ని సారాంశాలు అనుసరిస్తాయి.


క్రింది ప్రశ్నకు సూచనలు : ప్రవచనం 1తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (1) అనీ, ప్రవచనం (2)తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వ గలిగితే (2) అనీ, ప్రవచనం 1,2లను కలిపి మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (3) అనీ, ప్రవ చనం 1,2లు రెండింటినీ తీసుకున్నా ఇంకొంత అదనపు సమాచారం లేకుండా ప్రశ్నకు జవాబివ్వ లేకపోతే (4) అనీ మీ సమాధానం ఇవ్వండి.

133. సోమవారం నాడు ఎన్ని బహుమతి పెట్టెలు అమ్ముడు పోయినాయి?
   1. అంతకు క్రిందటి రోజు, అనగా ఆదివారం అమ్మిన పెట్టెల కంటే 10% అధికముగా అమ్ముడు పోయినాయి.
   2. షాపునకు వచ్చే ప్రతి మూడవ సందర్శకుడు పెట్టెను కొన్నాడు. మరియు ఆదివారము రోజు 1500 మంది సందర్శకులు ఉన్నారు.

134. ప్రవచనాలు :
   ఎ. ఏ రైలూ ఒక బస్సు కాదు.
   బి. ఏ బస్సూ ఒక ట్రక్ కాదు.

సారాంశములు :
   1. ఏ రైలూ ఒక ట్రక్ కాదు.
   2. ఏ ట్రక్ ఒక బస్సు కాదు.
   3. కొన్ని రైళ్ళు ట్రక్‌లు
   4. కొన్ని ట్రక్‌లు రైళ్ళు.
   1. 1 మాత్రమే అనుసరిస్తాయి.
   2. 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
   3. 1 మరియు 2 మాత్రమే అనుసరిస్తాయి.
   4. అన్ని సారాంశాలు అనుసరిస్తాయి.

135. ఈ కింది వెన్ చిత్రాలలో ఏది క్యారెట్, వంకాయ, కాయగూరలను సూచిస్తుంది




   1. ఎ  2. బి  3. డి  4. సి

136. లైట్ ని మార్నింగ్ అని, మార్నింగ్ ని డార్క్ అని, డార్క్ ని నైట్ అని, నైట్‌ని సన్‌షైన్ అని, సన్‌షైన్ ని డస్క్ అని అంటే, మనం ఎప్పుడు నిద్రిస్తాం?
   1. డస్క్  2. నైట్  3. సన్‌షైన్  4. డార్క్

137. TRUTH ను SUQSTVSUGI గా కోడ్ చేస్తే FALSE యొక్క కోడ్
   1. GHBCMNTUFG  2. EGZBKMTRDF
   3. DEZYTKQRCD  4. EGZBKMRTDF

138. DRIVER=12, PEDESTRIAN = 20, ACCIDENT=16 అయిన, CAR=?
   1. 8  2. 10  3. 6  4. 12

139. PRABA ను 27595గా, THILAK ను 368451గా కోడ్ చేసిన BHARATI యొక్క కోడ్ ఏమిటి?
   1. 9657538  2. 9658537
   3. 9675853  4. 9676865

140. TABLE యొక్క కోడ్ WDEOH అయినచో BOARD యొక్క కోడ్
   1. EDRUG  2. DRUGE
   3. ERDUG  4. EGURD

141. COLLEGE యొక్క కోడ్ AMJJCEC అయినచో UNIVERSIT యొక్క కోడ్
   1. JOVWFSTJUZ  2. SLGTCPQGRW
   3. JOVWFSTJUZ  4. SLGTCPQRWG

142. ZIP = 198 మరియు ZAP = 246 అయిన VIP =
   1. 248  2. 342  3. 212  4. 222

143. ఒక సంకేత భాషలో Kew Xas Huma deko అనగా She is eating apples అని అర్ధం. Kew tepo qua అనగా She sells toys అని అర్ధం మరయు Sul li m deko అనగా I Like apples అని అర్ధం. అయిన She మరియు Apples ను సూచించు కోడ్‌లు వరుసగా
   1. xas మరియు kew  2. Kew మరియు deko
   3. Kew మరియు kas  4. xas మరియు deko

144. SYSTEM ని SYSMET గా, NEARER ని AENRER గా రాసినట్లయితే FRACTION ని ఎలా రాయవచ్చు?
   1. FRATIOCN  2. FARCTION
   3. CARFNOIT  4. CARFIONT

145. ZEBRA ని 521023గా రాస్తే COBRA ను ఏ విధంగా రాయవచ్చును?
   1. 6302362  2. 6023362
   3. 6320362  4. 6230362

146. ఒక కోడ్‌భాషలో 123 అనగా Bright little boy అనియు, 145 అనగా Tall big boy మరియు 637 అనగా beautiful little flower అని అర్ధం అయిన ఆ భాషలో bright ను సూచించు అంకె
   1. 4  2. 2  3. 1  4. 3

147. FAT qT 6+1+20 చే సూచించినచో LEAN qT దీని ద్వారా సూచించవచ్చును.
   1. 12+5+1=13  2. 11+5+1=14
   3. 12+5+1+14  4. 13+5+1+13

148. ఒక కోడ్‌భాషలో TWINKLY ని SVHOJKX గా రాస్తే FILTERS యొక్క కోడ్ రూపం
   1. EHKSDQR  2. EGKUDQR
   3. EKUHQDR  4. EHKUDQR

149. MATHEMATICS = 12345123678 అయితే MAHATMA ఏమవుతుంది?
   1. 1243221  2. 1242131
   3. 1242312  4. 1242321

150. A=26, SUN=27 అయిన CAR=?
   1. 47  2. 59  3. 57  4. 43

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)3 | 2)2 | 3)3 | 4)4 | 5)2 | 6)3 |
| 7)4 | 8)4 | 9)4 | 10)4 | 11)3 | 12)3 |
| 13)3 | 14)1 | 15)1 | 16)4 | 17)3 | 18)3 |
| 19)1 | 20)3 | 21)1 | 22)2 | 23)2 | 24)2 |
| 25)1 | 26)2 | 27)3 | 28)2 | 29)3 | 30)2 |
| 31)1 | 32)1 | 33)1 | 34)1 | 35)2 | 36)2 |
| 37)3 | 38)1 | 39)1 | 40)1 | 41)4 | 42)1 |
| 43)3 | 44)2 | 45)1 | 46)2 | 47)1 | 48)2 |
| 49)1 | 50)4 | 51)3 | 52)2 | 53)2 | 54)4 |
| 55)2 | 56)1 | 57)2 | 58)2 | 59)4 | 60)1 |
| 61)4 | 62)2 | 63)2 | 64)4 | 65)4 | 66)2 |
| 67)1 | 68)4 | 69)1 | 70)1 | 71)3 | 72)4 |
| 73)4 | 74)2 | 75)2 | 76)1 | 77)3 | 78)1 |
| 79)3 | 80)3 | 81)3 | 82)2 | 83)1 | 84)3 |
| 85)3 | 86)4 | 87)2 | 88)2 | 89)1 | 90)1 |
| 91)1 | 92)4 | 93)2 | 94)3 | 95)1 | 96)3 |
| 97)1 | 98)2 | 99)2 | 100)2 | 101)2 | 102)2 |
| 103)2 | 104)2 | 105)1 | 106)1 | 107)2 | 108)4 |
| 109)4 | 110)1 | 111)4 | 112)1 | 113)3 | 114)3 |
| 115)4 | 116)4 | 117)3 | 118)2 | 119)4 | 120)3 |
| 121)3 | 122)1 | 123)3 | 124)1 | 125)1 | 126)2 |
| 127)2 | 128)1 | 129)1 | 130)1 | 131)4 | 132)2 |
| 133)3 | 134)3 | 135)2 | 136)3 | 137)4 | 138)3 |
| 139)1 | 140)3 | 141)2 | | | |
| 142)4 | 143)2 | 144)3 | | | |
| 145)1 | 146)2 | 147)3 | | | |
| 148)4 | 149)3 | 150)2 | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S.V.అకాడమీ,
తిరుపతి.

# సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్-2024

**ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత సర్వీసుల భర్తీకై నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. 1056 పోస్టులతో వెలువడిన ఈ భారీ నోటిఫికేషన్ వివరాలు తెలుసుకుందాం...**

సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు శుభవార్త. సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2024, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామ్-2024 నోటిఫికేషన్లను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసింది. ఈసారి సీఎస్ఈ నోటిఫికేషన్ ద్వారా 1056 పోస్టులను భర్తీ చేస్తారు. ఐఎఫ్ఎస్ నోటిఫికేషన్ ద్వారా 150 ఖాళీలను భర్తీ చేస్తారు.

UPSC CSE 2024 పరీక్షకు మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19 నుంచి నిర్వహిస్తారు.

**విద్యార్హతలు:**

అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుంచి బ్యాచిలర్ డిగ్రీలో పాస్ అవ్వాలి.

**వయో పరిమితి:**

అభ్యర్థుల వయసు 21 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి. ఆయా వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా మినహాయింపు ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:**

ఓబీసీ, ఇతర అభ్యర్థులకు రూ.100 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ఫీజు మినహాయింపు)

**ప్రిలిమినరీ పరీక్ష:**

ఇందులో ప్రశ్నలు ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి. ఈ ప్రశ్నల్లో నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్స్ రాసేందుకు అనుమతిస్తారు.

**మెయిన్స్ పరీక్ష:**

ఇది డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటుంది. మెయిన్స్ పాసైన తర్వాత ఇంటర్వ్యూ నిర్వహించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

**తెలుగు రాష్ట్రాల్లో ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలు:**

హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం.

**మెయిన్స్ పరీక్ష కేంద్రాలు:**

హైదరాబాద్, విజయవాడ

రాత పరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్స్), ఇంటర్వ్యూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థులు పూర్తి వివరాలను https://upsconline.nic.in వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

**సాధ్యమైనంత త్వరగా దరఖాస్తు చేయండి:**

పరీక్షా కేంద్రాలకు పరిమిత సామర్థ్యం ఉండటం, ముందు దరఖాస్తు చేసిన వారికి ముందు అనే ప్రాతిపదిక పైన యూపీఎస్సీ పరీక్షాకేంద్రాలు కేటాయిస్తుంది. కనుక వీలైనంత ముందు దరఖాస్తు చేసుకోవడం మంచిది.

**ఏఏ ఉద్యోగాలు**

సాధారణంగా సివిల్ సర్వీసులు అంటే కేవలం ఐ.ఎ.ఎస్. అనే భావన ఉంది. కానీ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐ.ఎ.ఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐ.పి.ఎస్) వంటి అఖిల భారత సర్వీసులతో పాటు 21 వివిధ సివిల్ సర్వీసులు ఈ పరీక్షలో ర్యాంకు ఆధారంగా భర్తీ చేస్తారు.

**పరీక్ష విధానం:**

సివిల్ సర్వీసు పరీక్ష రెండు స్థాయిల్లో జరుగుతుంది.

1. ప్రిలిమినరీ పరీక్ష 2. మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూ

**ప్రిలిమినరీ పరీక్ష**



ప్రిలిమినరీ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. దీనిలో రెండు పేపర్లుంటాయి. మొదటిదైన జనరల్ స్టడీస్‌కు కేటాయించిన మార్కులు 200 (100 ప్రశ్నలు). రెండవది ఆప్టిట్యూడ్ టెస్టు. దీనికి 200 మార్కులను (80 ప్రశ్నలు) కేటాయించారు. అభ్యర్థులు ఆప్టిట్యూడ్ టెస్టులో 33% మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి. జనరల్ స్టడీస్‌లో మార్కుల ఆధారంగా మెయిన్స్‌కు ఎంపికచేస్తారు ప్రిలిమ్స్‌లో జనరల్ స్టడీస్ (పేపర్-1)లో హిస్టరీ, జాగ్రఫీ, పాలిటీ,ఎకానమి, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌కు సంబంధించిన ప్రశ్నలుంటాయి. సీశాట్ (పేపర్-2)లో రీడింగ్ కాంప్రహెన్షన్, న్యూమరికల్ ఎబిలిటీ, డెసిషన్ మేకింగ్ అంశాల నుంచి ప్రశ్నలు ఉంటాయి.

**నెగెటివ్ మార్కులు...**

సివిల్స్ ప్రిలిమినరీలో నెగెటివ్ మార్కులు ఉన్నాయి. అందువల్ల ప్రశ్నలు గుర్తించేటప్పుడు జాగ్రత్త వహించాలి.

**మెయిన్స్**

ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తారు. మెయిన్స్‌లో మొత్తం 9 పేపర్లుంటాయి. పేపర్-1 భారతీయ భాష, పేపర్-2 ఇంగ్లీష్‌కు సంబంధించి ఉంటాయి. ఇవి కేవలం అర్హతకు ఉద్దేశించినవి మాత్రమే. జనరల్ ఎస్సే (250 మార్కులు), జనరల్ స్టడీస్ నాలుగు పేపర్లు (4x250=1000 మార్కులు), ఆప్షనల్ రెండు పేపర్లు (250+250=500 మార్కులు), ఉంటాయి. ఇవి డిస్క్రిప్టివ్ విధానంలో ఉంటాయి. అంటే అభ్యర్థులు వ్యాస రూపంలో సమాధానాలు రాయాల్సి ఉంటుంది.

తెలుగుతో పాటు భారత రాజ్యాంగం గుర్తించిన అన్ని ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష రాయవచ్చు. మెయిన్స్ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ 275 మార్కులకు నిర్వహిస్తారు.

# ఆంధ్రప్రదేశ్ నూతన జిల్లాల వివరాలు

(6వ పేజీ తరువాయి...)

- రాయదుర్గం అంటే రాజాగారి కోట (జైనక్షేత్రం)
- కణుదూరు : మల్లేశ్వర స్వామి దేవాలయం ఒకప్పటి జైనాలయం.
- అమరాపురం (జైనక్షేత్రం)
- రత్నగిరి (జైనక్షేత్రం)
- తాడిపత్రి (జైనుల క్షేత్రం)
- తగరకుంట (జైన)
- శ్రీ రామలింగేశ్వరాలయం (దక్షిణ కాశీగా పిలవబడుతుంది)
- గుగుడు (ఇది ఒక చారిత్రక ప్రదేశం)
- గుత్తికోట (ఇది అత్యంత పురాతనమైన దుర్గములలో ఒకటి)
- ప్రముఖులు :నీలం సంజీవరెడ్డి (ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి భారత రాష్ట్రపతి), బళ్ళారి రాఘవ
- కోనకొండ్లలో జంబూద్వీపం పెన్నా సిమెంట్స్, తాడిపత్రి
- అనంతసాగరం అనే చెరువు వల్ల ఈ జిల్లాకు అనంతపురం అనే పేరు వచ్చింది.
- గూటీ ఫోర్ట్ (విజయనగరకాలంలో నిర్మించబడిన పురాతన కొండ కోటలలో ఒకటి)

**22. శ్రీ సత్యసాయి జిల్లా**

- జిల్లా కేంద్రం : పుట్టపర్తి
- విస్తీర్ణం : 8,925 చ.కి.మీ.
- జనాభా : 18.400 లక్షలు
- మండలాలు : 32
- ధర్మవరం అతిపెద్ద పట్టు, జౌళి పరిశ్రమల కేంద్రం
- జిల్లాలో గాలులు చాలా వేగంగా వీస్తూ ఉంటాయి.
- ఈ కాలాన్ని స్థానికంగా గాలికాలం అని అంటారు.
- పర్యాటక ప్రదేశాలు : లేపాక్షి (శైవక్షేత్రం), పుట్టపర్తి, (శ్రీసత్యసాయిబాబా.పుట్టపర్తికి తొలత ఉన్న పేరు గొల్లపాళ్యం. తర్వాత వాల్మీకిపురం అనే పేరు కూడా వచ్చింది..తిమ్మమ్మ మర్రిమాను (దక్షిణ భారతదేశంలో అతిపెద్ద వృక్షం.
- పెనుకొండ : బుక్కరాయుడు కట్టించిన కోట.
- యెర్రమంచి గేటు : ఆంజనేయుని విగ్రహం
- కదిరి : శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం.
- యోగి వేమన సమాధి, కుంభకర్ణ థీమ్ పార్క్
- ప్రముఖులు : పుట్టపర్తి నారాయణాచార్యులు (సరస్వతీ పుత్ర అనే బిరుదు కలదు).
- నిమ్మలకుంట లెదర్ పప్పెటరీ క్రాఫ్ట్ (తోలు బొమ్మలాట) కళకు ప్రసిద్ధి
- బంగారం ఉత్పత్తికి రామగిరి ప్రాంతం ప్రసిద్ధి.

**23. వైఎస్ ఆర్**

- జిల్లా కేంద్రం : కడప
- విస్తీర్ణం : 11,228 చ.కి.మీ.
- జనాభా : 20.607 లక్షలు
- మండలాలు : 36
- పర్యాటక ప్రదేశాలు :
- ఒంటిమిట్ట కోదండరామ దేవాలయం
- అమీన్ పీర్ దర్గా (దీనిని దక్షిణ భారతదేశపు అజ్మీర్ అంటారు)
- పుష్పగిరి ఆలయ సముదాయం (పెన్నానది ఒడ్డున)
- గండి : ఆంజనేయుడు (వాయుక్షేత్రం)
- బ్రహ్మంగారి మఠం : కంది మల్లాయపల్లి.
- సిద్ధవటం కోట (దక్షిణ కాశికి సింహద్వారం అని పిలుస్తారు)
- గండికోట : జమ్మలమడుగు
- తిరుపతి వెళ్ళే భక్తులకు దేవుని గడప అనే పేరుతో ప్రధాన ద్వారంగా ఉండడం చేత దీనికి కడప అనే పేరు రావడం జరిగింది.
- ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాచీనమైన భూభాగం కడప బేసిన్.
- ఉల్లిపాయలపరిశోధన కేంద్రం ఎర్రగుంట్లలో కలదు.
- తుమ్మలపల్లి వద్ద యురేనియంను వెలికి తీస్తున్నారు.
- ఆస్‌బెస్టాస్ నిల్వలు వైఎస్ఆర్ జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాంకింగ్ రంగంలో పూర్తిస్థాయి తొలి డిజిటల్ జిల్లా వైఎస్ఆర్ జిల్లా.

**24. అన్నమయ్య**

- జిల్లా కేంద్రం : రాయచోటి
- విస్తీర్ణం : 7,951 చ.కి.మీ.
- జనాభా : 16.973 లక్షలు
- మండలాలు : 30
- ప్రాజెక్టులు: అన్నమయ్య ప్రాజెక్టు, వెలిగల్లు ఆనకట్టు, బహుద, చిన్నేరు ప్రాజెక్టు, మిట్టసాని పల్లి ప్రాజెక్టు.
- పర్యాటక కేంద్రాలు : హార్స్ లీ హిల్స్, మదనపల్లె, (శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం (తాళ్ళపాక), గుర్రంకొండ, అత్తిరాల, నందలూరు.
- పీలేరులో వేరుశనగ నూనె కేంద్రం కలదు.
- రాజంపేట ప్రాంతంలో తెల్లబంకమన్ను నిల్వలు ఉన్నాయి. మంగంపేట బెలైటిస్ గనులు ఉన్నాయి.
- ప్రముఖులు : తాళ్ళపాక అన్నమయ్య (తెలుగు పాటల తాతగా పిలుస్తారు)
- హార్స్‌లీ హిల్స్ : ఆంధ్ర ఊటీ అని కూడా పిలుస్తారు. పూర్వం నామం ఏనుగు మల్లమ్మ కొండలు. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ వేసవి విడిది.
- మదనపల్లి బీటీ కళాశాలలో మొదటిసారిగా జాతీయగీతం జనగణమనను విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ భాష నుండి ఆంగ్లంలోకి అనువాదం చేసి ఆలపించారు.

**25. చిత్తూరు**

- జిల్లా కేంద్రం : చిత్తూరు
- విస్తీర్ణం : 6,855 చ.కి.మీ.
- జనాభా : 18.730 లక్షలు
- మండలాలు : 31
- ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక ఏనుగుల సంరక్షణ కేంద్రం - కౌండిన్య (రాయల్ ఎలిఫెంట్ రిజర్వు)
- కాణిపాకం : శ్రీ వరసిద్ధి వినాయకుడు
- శ్రీ మొగిలేశ్వర స్వామి దేవాలయం(దక్షిణ కైలాసం)
- అర్ధగిరి (త్రేతాయుగానికి సంబంధించిన ఒక సంఘటన నుండి వచ్చింది)
- వేపంజేరి : పురాతన వైష్ణవ క్షేత్రం
- బుగ్గ అగ్రహారం : శ్రీ కాశీ విశ్వేశ్వర మరియు అన్నపూర్ణేశ్వరి దేవాలయం.
- కైగల్ జలపాతం : బైరెడ్డిపల్లి.
- వెంకటగిరి (మొదట దీనిని కలిమిలి అని పిలిచేవారు)
- పుంగనూరు (దేవాలయం పట్టణం అని ముద్దుపేరు)
- జిల్లాలో చిత్తూరు గంగమ్మ జాతర వైభవంగా జరుగుతుంది.
- ద్రవిడ విశ్వవిద్యాలయం కుప్పం
- ఎన్టీఆర్ జలాశయం.

**26. తిరుపతి**

- జిల్లా కేంద్రం : తిరుపతి
- విస్తీర్ణం : 8,231 చ.కి.మీ.
- జనాభా : 21.970 లక్షలు, మండలాలు : 34
- పర్యాటక కేంద్రాలు : తిరుపతి, శ్రీ వరాహస్వామి ఆలయం, శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయం (తిరుచానూరు), అలిమేలు మంగాపురం.
- శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, శ్రీ కోదండ రామస్వామి ఆలయం, శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయం (తిరుపతిలోని ఏకైక శివాలయం)
- శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం.
- శిలాతోరణం, తిరుమల, శ్రీవారిమెట్టు, కైలాసకోన జలపాతం, కళ్యాణి డ్యామ్ (రంగంపేట), శ్రీ వెంకటేశ్వర జులాజికల్ పార్క్, సదాశివకోన పుత్తూరు, వకుళామాత దేవాలయం (పేరూరు)
- శ్రీకాళహస్తి (స్వర్ణముఖి నది తూర్పు ఒడ్డున)
- ప్రపంచంలో అత్యంత పురాతన శివలింగం గుడిమల్లం (తిరుపతి)
- తలకోన జలపాతం (ఎర్రవారి పాలెం)
- శ్రీహరికోట (పులికాట్ సరస్సులో కలదు)
- నేలపట్టు పక్షుల అభయారణ్యం.
- పులికాట్ సరస్సు (ఎ.పి.లో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు),(ప్రఖ్యాత పుత్తూరు కట్టు ఈ జిల్లాలోనిదే.
- వేదిక్ యూనివర్సిటీ, తిరుపతి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 12 -18**

- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని నగరం అబుదాబికి సమీపంలో హిందూ దేవాలయాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. హిందూ మతంలోని వైష్ణవుడైన స్వామి నారాయణ సంప్రదాయానికి చెందిన బోచ సన్యాసి అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణ సంస్థ (బీఏపీఎస్) ఈ ఆలయాన్ని నిర్మించింది. ఇది అబుదాబిలో తొలి రాతి హిందూ దేవాలయం కావడం విశేషం. భారత్, అరబ్ దేశాలు సంయుక్తంగా ఈ ఆలయాన్ని నిర్మించాయి. మత సామరస్యానికి ప్రతీకగా ఈ ఆలయానికి వాస్తు శిల్పిగా క్యాథలిక్ క్రిస్టియన్, ప్రాజెక్ట్ మేనేజర్‌గా సిక్కు మతస్థుడు ఉన్నారు. ఫౌండేషన్ డిజైనర్ బుద్దిస్ట్ కాగా, నిర్మాణ సంస్థ పార్సీలకు చెందినది. డైరెక్టర్ జైన మతానికి చెందిన వ్యక్తి అని బీఏపీఎస్ ప్రతినిధి వెల్లడించారు. ఈ ఆలయంలో ఏడు శిఖరాలున్నాయి. ఆలయంలో నిర్మించిన ఏడు శిఖరాలు యూఏఈలోని ఏడు ఎమిరేట్స్‌కు ప్రతిరూపాలుగా చెప్తారు. నాగరా సంప్రదాయ శైలిలో దీన్ని నిర్మించారు. ఆలయ ముందు భాగంలో విశ్వవ్యాప్త విలువలు, విభిన్న సంస్కృతుల సామరస్య కథలు, హిందూ ఆధ్యాత్మిక వేత్తలు, వారి అవతారాల వర్ణనలు ఉన్నాయి. ఈ ఆలయం ఎత్తు 108 అడుగులు, పొడవు 262 అడుగులు, వెడల్పు 180 అడుగులు. బయటి ముఖభాగంలో రాజస్థాన్ నుంచి తెచ్చిన గులాబీ ఇసుక రాయిని ఉపయోగించగా లోపలి భాగంలో ఇటాలియన్ పాలరాతిని ఉపయోగించారు. ఈ ఆలయంలో రెండు కేంద్ర గోపురాలున్నాయి. డోమ్ ఆఫ్ హార్మోని, డోమ్ ఆఫ్ పీస్‌గా వీటిని పేర్కొంటున్నారు.
- అమెరికాలో ఓ వ్యక్తికి బుబోనిక్ ప్లేగు సోకింది. పెంపుడు పిల్లి నుంచి ఆ వ్యాధి వ్యాపించి ఉంటుందని భావిస్తున్నారు.
- పాకిస్థాన్‌లో తాజాగా ముగిసిన జాతీయ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చెందిన పీఎంఎల్-ఎన్ పార్టీ తో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆరు పార్టీలు అంగీకరించాయి. అయితే ప్రధాని అభ్యర్థిగా షెహబాజ్ షరీఫ్‌ను నియమిస్తూ పీఎంఎల్-ఎన్ పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ నిర్ణయం తీసుకున్నారు.
- యూఏఈ-భారత్ మధ్య భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అబుదాబిలోని జలేద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో మంగళవారం జరిగిన అహ్లాన్ మోదీ కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. యూఏఈ ప్రభుత్వం తనను అత్యున్నత పురస్కారం ది ఆర్డర్ ఆఫ్ జాయెద్‌తో సత్కరించినట్టు ప్రధాని తెలిపారు.
- ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ బిన్ జాయేద్ అల్ నయూఏఈలో యూపీఐ రూపే కార్డు సేవలను ప్రారంభించారు.
- అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా తన పదవికి రాజీనామా చేశారు.
- అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు న్యూయార్క్ జడ్జి 355 మిలియన్ల డాలర్లు (దాదాపు 2900 కోట్లు)జరిమానా విధించారు. తప్పుడు ఆర్థిక పత్రాలతో బ్యాంకులను మోసం చేసిన కేసులో న్యూయార్క్ జడ్జి ఈ తీర్పును వెలువరిచారు.
- పాకిస్థాన్ ఎన్నికల్లో పోల్ రిగ్గింగ్, ఫలితాల మార్పులో ఆ దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్, ప్రధాన న్యాయమూర్తికి ప్రమేయం ఉందని ఆరోపిస్తూ, ఈ తప్పులన్నింటికీ బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్లు రావల్పిండి ఎన్నికల కమిషనర్ లియాఖత్ అలీ చత్తా తెలిపారు.
- రఫా పట్టణంపై దాడులకు ఇజ్రాయెల్ దళాలు సన్నాహాలు చేస్తుండటంతో ఈజిప్ట్ అప్రమత్తమైంది. దక్షిణ గాజా సరిహద్దుల్లో భారీ గోడను నిర్మిస్తున్నది.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బద్ధ విరోధి, ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నావల్నీ అనుమానాస్పద రీతిలో మృతి చెందారు.
- ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో అమెరికా, చైనా తర్వాత 3వస్థానంలోనున్న జపాన్ తాజాగా నాలుగో స్థానానికి పడిపోయింది.






- అంతరిక్ష ప్రయోగాల్లో ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహిస్తున్న నాసా, తాజాగా చంద్రుడిపైకి మరో ల్యాండర్ 'ద ఒడిస్సే'ను పంపింది.
- నెదర్లాండ్స్ మాజీ ప్రధాని డ్రయెస్ వ్యాన్ అగ్ట్, ఆయన భార్య ఇజెనీ ఈ నెల 5న వారు నిజ్ మెజెన్‌లో కారుణ్య మరణం పొందినట్టు అగ్ట్ ప్రారంభించిన మానవహక్కుల సంఘం వెల్లడించింది.
- అంతరిక్షంలో అణ్వాయుధాలను మోహరించేందుకు రష్యా ప్రణాళికలు వేస్తున్నట్లు అమెరికా పేర్కొన్నది. జాతీయ భద్రతకు ఇది తీవ్ర విఘాతమనీ, అమెరికా శాటిలైట్ వ్యవస్థను రష్యా అంతరిక్ష అణ్వాయుధం ప్రమాదంలో నెట్టివేస్తుందని, అంతరిక్షంలోని కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థ ధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు.
- మహిళల టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా ప్లేయర్ అనాబెల్ సథర్‌లాండ్ (256 బంతుల్లో 210 పరుగులు, 27 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేసింది.

## జాతీయం

**ఫిబ్రవరి 12 -18**

- ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది.
- కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలైన సోనియా గాంధీ, రాజస్థాన్ నుంచి రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.
- 2004 నుంచి వరుసగా రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న , కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ తన నియోజక వర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ ప్రజలకు లేఖ రాశారు. ఆరోగ్యం, వయస్సు పైబడటంతో వచ్చే సమస్యల కారణంగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలిపారు.
- ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (IRCTC) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ 1990 బ్యాచ్ అధికారి సంజయ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు.
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రముఖ గాయని, సినీ నటి విజయలక్ష్మి అలియాస్ మల్లికా రాజ్‌పుత్ సుల్తాన్‌పూర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.
- డిప్యూటీ సీఎంల నియామకం రాజ్యాంగ వ్యతిరేకం కాదు అని సుప్రీంకోర్టు తెలిపింది.
- గూఢచర్యం ఆరోపణలతో అరెస్టయిన ఎనిమిది మంది భారత నేవీ మాజీ అధికారులను ఖతర్ ప్రభుత్వం విడుదల చేసింది.
- ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా ఉచిత విద్యుత్ పథకం పీఎం సూర్య ఘర్ : బిజ్లీ ముఫ్త్ యోజన పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా ప్రజలకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌నందిం చేందుకు కేంద్రం ఇటీవల బడ్జెట్‌లో పథకాన్ని ప్రవేశపెట్టింది. రూ.75వేలకోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు ద్వారా ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించడం ద్వారా కోటి ఇండ్లలో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకు న్నట్లు తెలిపారు.



- భారత్‌కు చెందిన యూపీఐ ఆధారిత చెల్లింపులు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభం అయ్యాయి.
- దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ముఖ్యమంత్రిగా ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నిలిచారు.
- మధ్యప్రదేశ్ తులసీపీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక వేత్త రామభద్రాచార్య, ప్రముఖ ఉర్దూ కవి, హిందీ సినీ గేయ రచయిత గుల్జార్‌లను జ్ఞానపీఠ్ పురస్కారం వరించింది. హిందీ సినీ గేయ రచయితగా, ఉర్దూ కవిగా గుల్జార్ అనేక అవార్డులు, పురస్కారాలను పొందారు. సాహితీ ప్రపంచంలో తనదైన ముద్రవేశారు. 2013లో దాదాసాహెబ్ ఫాల్కే, 2004లో పద్మభూషణ్, ఐదుసార్లు జాతీయ ఫిల్మ్ అవార్డులను గుల్జార్ అందుకున్నారు. జగద్గురు రామభద్రాచార్య బాల్యం నుంచి అంధుడైనప్పటికీ, బ్రెయిలీ లిపి సాయం లేకుండా వివిధ భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. సంస్కృతం, అవధి, మైథిలి తదితర భాషల్లో అశువుగా కవిత్వం చెప్పగలరు. 100కుపైగా పుస్తకాలను రచించారు. తులసీదాస్ పేరు మీద చిత్రకూట్‌లోని మత, సామాజిక సేవా సంస్థ తులసీ పీఠ్ వ్యవస్థాపకులు, అధిపతిగా ఉన్నారు.
- లోక్‌సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయని ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించారు
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరి కోట నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. మూడో తరం వాతావరణ శాటిలైట్ 'ఇన్‌శాట్-3డీఎస్'ను భూకక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. 'నాటీ బాయ్' అని శాస్త్రవేత్తలు ముద్దుగా పిలిచే 2,274 కిలోల బరువు గల ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది.వాతావరణ పరిశీలనను మెరుగు పరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాల్ని పర్యవేక్షించడానికి ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. తద్వారా వాతావరణ, విపత్తు హెచ్చరిక వ్యవస్థలు మరింత మెరుగుపడటానికి ఆస్కారముంది.
- అధిక రెజల్యూషన్ గల ఫొటోలు తీసే ఇస్రో రెండో తరంలోని మొదటి ఉపగ్రహమైన కార్టోశాట్-2ను శుక్రవారం విజయవంతంగా భూ వాతావరణంలోకి తీసుకొచ్చినట్టు ఆ సంస్థ వెల్లడించింది
- భారత స్టార్ షాట్‌పుటర్ తేజిందర్‌పాల్ సింగ్ తూర్ టెహ్రాన్‌లో జరుగుతున్న ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్స్ లో పసిడి పతకం సాధించాడు.
- బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్ లో భారత మహిళా షట్లర్లు చరిత్ర సృష్టించారు. మలేషియాలో జరుగుతున్నఈ టోర్నీలో దేశానికి తొలి పసిడి పతకం అందించారు
- ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలే వికెట్ తీయడంతో భారత బౌలర్ అశ్విన్ 500 వికెట్ల క్లబ్‌లో చేరాడు.

## రాష్ట్రీయం

- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని కాదని, తెలంగాణకు ఒక కళంకంగా మిగిలి పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్‌గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుసేన్‌ను నియమించారు.
- గ్రామపంచాయతీలో ప్రతి రెండు నెలలకొకసారి గ్రామసభ నిర్వహించాలని, గ్రామ రికార్డులన్నీ పంచాయతీ కార్యాలయంలోనే ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.
- జెర్రి విషంలో ఔషధ గుణాలు ఉంటాయని సీసీఎంబీ పరిశోధకులు పేర్కొన్నారు.



- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం సమ్మక్క-సారక్క మండమెలిగే పండుగను పూజారులు ఘనంగా నిర్వహించారు.
- ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ ఓవరాల్ చాంపియన్ (చార్మినార్ ట్రోఫీ)గా నిలిచింది.
- సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలో రైల్వేస్టేషన్(హాల్ట్) నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు భూమి పూజ చేశారు.
- హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ అగ్గలయ్య గుట్టపై శివలింగం, ఇతర చిత్రాలు ఉన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి వెల్లడించారు.
- ప్రపంచ అగ్రశ్రేణి విద్యాసంస్థ, హైదరాబాద్‌లోని ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ) దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది.
- 8 రోజుల పాటు జరిగిన తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు, ఇరిగేషన్ శాఖపై శ్వేత పత్రం మీద జరిగిన చర్చతో ముగిసాయి.
- ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో బర్డ్‌ఫ్లూ తీవ్ర కలకలం రేపుతోంది. వారం రోజులుగా పొదలకూరు, కోవూరు మండలాల్లో పెద్ద సంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. చనిపోయిన కోళ్లకు ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా అనే వైరస్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. కోళ్ల పరిశ్రమలు ఎక్కువగా ఉన్న కృష్ణా, గోదావరి జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు బర్డ్ ఫ్లూ అదుపులోనే ఉందని ఎవరికైనా అనుమానాలు ఉంటే 1962 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.
- దేశ చరిత్రలోనే తొలిసారిగా సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్)లో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) నియామక పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించనున్నారు.
- విశాఖ ఆర్కే బీచ్ లో నావికాదళ విన్యాసం మిలాన్ 2024 ను ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. దాదాపు యాభై స్నేహపూర్వక దేశాలు, ఇరవై యుద్ధ నౌకలతో పాటు సముద్ర గస్తీ విమానాలు ఫ్లాగ్‌షిప్‌లో పాల్గొంటున్నాయి.
- ఇన్‌శాట్-3 డీఎస్ అనే కొత్త వెదర్ శాటిలైట్‌ను భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో) విజయవంతంగా ప్రయోగించింది. 2275 కిలోల బరువు గల ఈ ఉపగ్రహాన్ని ఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకె ట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దీన్ని ఇస్రో (ISRO) ప్రయోగించింది.

